# జ్ఞానామృతం



త్రిమూర్తి శివశక్తి విజయ స్వరూపిణులు

లక్ష్మి, దుర్గ, సరస్వతి

























**1.సీతాఫల్‌మండి(సికింద్రాబాద్):**'టీచర్స్‌డే' సందర్భంగా ఉపాధ్యాయులనుసన్మానిస్తూ బి.కె.నిర్మలగారు. **2.బోయిన్‌పల్లి(సికింద్రాబాద్):**'టీచర్స్‌డే' సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించిన అనంతరం బి.కె. ఉమగారు. **3.చీపురుపల్లి(విజయనగరం):**శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో 'కృష్ణపోటీ'లో విజేతలకు బహుమతినిస్తూ డిప్యూటీతహసిల్దార్ పి.రామారావుగారు, బి.కె.శాంతిగారు. **4.బుచ్చిరాజుపాలెం(విశాఖ):**శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా కార్పొరేటర్ బొమ్మిడి రమణగారిని సన్మానిస్తూ బి.కె.గోపాలక్రిష్ణగారు, బి.కె.శ్రీనివాసరావుగారు, బి.కె.శ్రీలక్ష్మిగారు తదితరులు. **5.ఆర్యాపురం(రాజమండ్రి):** శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో బి.కె.సత్యవాణిగారు,తదితరులు. **6.శ్రీహరిపురం(విశాఖ):**శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో బి.కె. శివలీలగారు,బి.కె.సింధుగారు. **7.రాంనగర్(సికింద్రాబాద్):** డా॥నగేష్‌గారికి రాఖీకట్టి ఈశ్వరీయ కానుకనిస్తూ బి.కె.శ్రీలతగారు, బి.కె.వెంకన్నగారు. **8.ఓంశాంతినగర్(కడప):** జిల్లాకలెక్టర్ విజయరామరాజుగారికి రాఖీకట్టి ఈశ్వరీయకానుకనిస్తూ బి.కె. గీతాబెహన్‌జీ.



పాఠక మహాశయులకు

## విజయ దశమి శుభాకాంక్షలు

- ప్రధాన సంపాదకులు


# GYANAMRUTHAM

TELUGU MONTHLY MAGAZINE

VOL.17 ISSUE 7 OCTOBER 2021


## జ్ఞానసూచిక


- సంపాదకీయం
  మానసిక వ్యసనం ... 4
- బాబాను ప్రేమతో... ... 6
- సంజయుని కలం:
  యోగంలో సఫలత ... 8
- జ్ఞానపదులు ...10
- అవ్యక్త స్థితి ...11
- అంతరంగం శీర్షిక:
  క్షామం ...13
- మురళీధరుని మురళి ...14
- హెచ్చరిక ...16
- అలౌకిక అనుభవం ...18
- రాజ్యపాలన-ప్రజాప్రభుత్వం ...20
- అంతరంగం శీర్షిక:
  క్షేమం ...24
- ధర్మయుద్ధం ...26
- కథామృతం:
  టీ - కప్పు ...29
- శివశక్తిస్వరూపిని దుర్గాదేవి ...30
- యోగానికి ఆధారం... ...31
- చాణక్యనీతి ...34



**"GYANAMRUTHAM" Telugu Monthly Magazine**

Editor : **Rajyogini B.K. Saroja**

**PRAJAPITA BRAHMA KUMARIS ISHWARIYA VISHWAVIDYALAYA**

H.Q.: Mount Abu, Rajasthan, India

**B.O. :** # 7-1-406, Monda Market, Secunderabad - 500 003.

Phone : 040-2771 2444 E-mail : **mondabk@gmail.com**


**గమనిక:**

చందాదారులుగా చేరదలచుకున్నవారు తమ **చందాలను** **యం.ఓ. / డి.డి. / నగదు** ద్వారా **"GYANAMRUTHAM"** పేరిట మాత్రమే పంపగలరని మనవి.

**సంవత్సర చందా : రూ.100/-మాత్రమే**


ప్రధాన సంపాదకులు : **బి.కె. సరోజ బెహన్**

సహ సంపాదకులు: **బి.కె. ప్రేమ్‌కుమార్**

సంపాదకీయం

# మానసిక వ్యసనం



దీర్ఘకాలికంగా ఉన్న కోపం, భయం కామోద్రేకం, హింసా ప్రవృత్తి, దొంగతనం, ఈర్ష్య, అసూయ, దురాశ దిగులుపడే మనస్తత్వం మోసం మూర్ఖత్వం వంటివన్నీ మానసిక వైపరీత్యాలే. అతిగాకోపం ప్రదర్శించేవారిని రెచ్చగొట్టినా కోపగించనివ్యక్తి సహవాసంలోను, కామోద్రేకిని ఆత్మనిగ్రహం ఉన్నవారితోను, దొంగతనం చేసేవారిని నిజాయితీపరులతోను, పిరికివారిని ధైర్యవంతుల సహచర్యంలోను, నిరుత్సాహపడేవారిని మరియు ప్రతిచిన్న విషయానికి చిన్నబుచ్చుకొనే వారిని ఉత్సాహవంతులైన వ్యక్తుల సహచర్యంలో ఉంచాలి.



**మ**నిషికి వ్యసనమనేది ఒక వసనం వంటిది. కనీసం మనిషి తాను ధరించే వస్త్రాలు మురికియైనా, చిరిగిపోయినా వెంటనే మార్చు కుంటాడు. ఇంటిని,పరిసరాలనుకూడ శుచి,శుభ్రతతో ఉంచుకోవ డానికి ప్రయత్నిస్తాడు. నేటి సమాజంలో మనిషిని పీడించే వ్యసనాలు రెండు విధాలు ఒకటి 'భౌతిక మైనవి', మరొకటి సూక్ష్మంగా తనకు తాను గ్రహించలేనివి, గ్రహించినా దిద్దుకోలేనివి 'మానసిక వ్యసనాలు'. తాగడం, అతిగా తినడం, జూదం మరి ఇతరులను అనవసరంగా నిందిస్తూ గొడవలు చేయడం వంటివి భౌతికవ్యసనాలు. వ్యసనాలేవైనా వ్యక్తిత్వానికి, సమాజానికికూడ చెరుపు చేస్తుంటాయి. పరువు మర్యాదలను దిగజార్చి చెడుకర్మలను చేసేందుకు మరింత ప్రోత్సాహాన్నిస్తాయి. ఇంతేగాక అనారోగ్యం ఆయుక్షీణంతోపాటు ధన నష్టాన్ని కూడ కలిగించి జీవితాన్ని అశాంతిపాలుచేస్తాయి.

దీర్ఘకాలికంగా ఉన్న కోపం, భయం కామోద్రేకం, హింసాప్రవృత్తి, దొంగతనం, ఈర్ష్య, అసూయ, దురాశ దిగులుపడే మనస్తత్వం మోసం మూర్ఖత్వం వంటివన్నీ మానసిక వైపరీత్యాలే.

చిన్నతనంనుంచే వ్యక్తి పైనచెప్పిన విపరీత లక్షణాలలో ఏదైనా ప్రదర్శి స్తుంటే ఆ లక్షణాలు వారి పూర్వజన్మలోనే ఏర్పరచుకున్నవని తెలియాలి.

తల్లిదండ్రులు ఈ చెడులక్షణాలను తమ పిల్లలలో బాల్యంలోనే వున్నాయని గ్రహిస్తే వారిని మానసిక వ్యసనపరులుగా మారక ముందే వారికోసం సరియైనపరిష్కారం కనుక్కోగలగాలి. వీలైతే వారి పరిసరా లను మార్చి ఆధ్యాత్మిక గురువుల శిక్షణలో ఉంచడం శ్రేయస్కరం.

వారు మంచి పరిసరాలు, మంచిసాంగత్యంలో ఉంటే మానసిక వ్యసనపరులు పుట్టుకతో వచ్చిన చెడు లక్షణాల పిడికిలి నుండి విముక్తి పొందగలరు శిక్షణపొందేటపుడు తన చెడుఅలవాట్ల వలన కలిగే దుష్పరిణామాలను వారికి వివరించాలి. పుట్టుకతోవచ్చిన చెడు సంస్కారమును వ్యక్తం చేసిన ప్రతిసారీ అవి బలపడి ఆ వ్యక్తిని బానిసగా చేసుకుంటాయి.

చిన్నపిల్లల మనసులు మృదువుగా మారేస్థితిలో ఉన్నపుడు చెడు పరిసరాలలోవుంటే వారికి చెడుఅలవాట్లవుతాయి. వాటితో కొంత కాలానికి వారు మానసిక వ్యసనపరులవుతారు. ఈ విషయంలో తల్లిదండ్రులు వారిని గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలి. వారి శక్తులను సృజనాత్మకంగా ఉపయోగించే పద్ధతిని కనిపెట్టగలగాలి.

మాటిమాటికీ చెడుపనులు చేయడంవలన వారిలో ఏర్పడిన వైఖరికి వాదించినా ప్రయోజనం లేదు. వారిని మానసిక రోగులుగా భావించి చికిత్స చేయించాలి. ఏరకమైన వ్యసనపరులకైనా వారి సహవాసాలన్ని మార్చడమే ఉత్తమచికిత్స. బుద్ధి పూర్వకంగా వ్యసనాలకు బానిస అయినందున వారు చెడును ప్రతిఘటించలేరు, ఈ విషపూరితమైన మానసికస్థితికి విరుగుడుగా వారిని మంచి పరిస రాలకు మార్చడమే సరియైన చికిత్స.

అతిగాకోపం ప్రదర్శించేవారిని రెచ్చగొట్టినా కోప గించనివ్యక్తి సహవాసంలోను, కామోద్రేకిని ఆత్మనిగ్రహం ఉన్నవారితోను, దొంగతనం చేసేవారిని నిజాయితీపరులతోను, పిరికివారిని ధైర్యవంతుల సహచర్యంలోను, నిరుత్సాహపడేవారిని మరియు ప్రతిచిన్న విషయానికి చిన్నబుచ్చుకొనే వారిని ఉత్సాహవంతులైన వ్యక్తుల సహచర్యంలో ఉంచాలి. మాంసాహారం మానసిక రోగులను మరింత వ్యసన పరులుగా చేస్తుందని గుర్తించాలి. పండ్లు కూర గాయలుతింటూ వారంలో ఒక్కరోజు ఏదైనా పండ్లరసం త్రాగి ఉపవాసంఉంటే చెడుఅలవాట్లు మనసు నుంచి తొలగి ఆధ్యాత్మిక చింతనవైపు మనసును మరల్చవచ్చును. కాముకత్వం నాడీ మండలానికి హానికలిగించి సంకల్పశక్తిని నశింప జేస్తుంది.

తరచుగా తనసంపాదనతో కుటుంబాన్ని పోషించే వారు తమ కుటుంబసభ్యులను శాసిస్తూ మానసిక వ్యసనపరుల్లా ప్రవర్తిస్తారు. చిన్నసైజు నియంతల్లా కుటుంబ సభ్యులమీద అధికారాన్ని ప్రదర్శించి వారికి తమయెడల వున్నగౌరవాన్ని పాడుచేసుకోకూడదు.

తమ హింసాప్రవృత్తిని అదుపులో పెట్టలేక తెలివి తక్కువ ప్రవర్తనతో తమ కుటుంబసభ్యులు, సహ చరులను కష్టాలపాలుచేసి తాముకూడ కష్టపడ తారు. కపటంతో ప్రవర్తించడంకంటే కటువుగా ప్రవర్తించడమే మంచిదనిపిస్తుంది. చిరునవ్వులనే గులాబి పాదలక్రింద నుండి కపటమనే పాము హటాత్తుగా బయటికివచ్చి కాటేయడాన్ని ఎవరూ ఇష్టపడరు. మానసిక వ్యసనపరులు ఆత్మజ్ఞానంతో పాటు రాజయోగసాధన ద్వారా ఆత్మనిగ్రహాన్ని కలిగిఉండటం ఎంతో అవసరం.

**బి.కె. సరోజ**
ప్రధాన సంపాదకురాలు

# శతక రత్నావళి

**నీళ్ళలోన మీను నిగిడి దూరముపారు**
**బయట మూరెడైన బారలేదు**
**స్థాన బలముగాని తన బలిమి**
**గాదయా**
**విశ్వదాభిరామ ! వినురవేమ !**

**భావము :** *చేప నీటిలో ఉన్నంతవరకు ఎంత దూరమైనా పరుగెడుతుంది. బయటపడేస్తే మూరెడు దూరం కూడా పాకలేదు. ఇదే విధంగా ఎంత గొప్పవారికైనా స్థానబలాన్నిబట్టి పలుకుబడి, ప్రాబల్యం చెల్లుబాటవుతాయి.*

ఓం శాంతి



# బాబాను ప్రేమతో...

• రాజయోగిని గుల్జార్ దాదీజీ.

మధురమైన బాబా ఎంతో ప్రేమనిస్తారు. ఏదైనా వ్యర్థ సంకల్పంవస్తే దోమల్ని తరిమినట్లు తరిమివేయాలి. నిండుగా ఉన్న వస్తువు కదలదు. మనసుకు యజమానులం గనుక మనసు చలించ రాదు.

శరీరంలో చేతులు, కాళ్ళు మొ॥ వాటిని మనకు నచ్చినట్లు ఉపయోగించే వాటికి మనం యజమానులం. మనసు సూక్ష్మం కాని మనసును యజమానియై ఉపయోగించాలి,మనసు మనల్ని నడిపించకూడదు. శ్రీమతం కాదనితెలిసి మనసు మాచేతుల్లో లేదంటారు. ఒకవేళ మనసు నాది అయితే దానిపైన సంపూర్ణ అధికారం కూడా నాదే. మనం ఎలా కావాలంటే అలా ఉపయోగించుకొంటూ మనసు మన మాటవినాలి.వద్దనుకున్నా దేహాభిమానంలో ఎందుకు వస్తారు?

63జన్మలనుండి దేహంతో తగుల్పాటుఏర్పడింది. మోహమున్నందువలన వద్దనుకున్నా గుర్తు వస్తుంది. దేహంతో ప్రీతి ఏర్పడినందున దేహాన్ని మరచిపోవడం కష్టమనిపించినట్లే, బాబానుగుర్తు చేయడం సహజమై మర్చిపోవడం కష్టమనిపించాలి.

బాబానే మన ప్రపంచమైతే సహజంగా గుర్తురావాలి. బాబా కూడా ఒకటే మాట చెబుతారు నన్నొక్కడినే గుర్తుచేయండి అని. చాలామంది బాబాను గుర్తు చేస్తారుకాని ఆత్మగాభావించి గుర్తుచేయరు. ఒకవేళ దేహ అభిమానంలో వుండి బాబాఅంటే బాబా ఎందుకు వింటాడు?

**శివబాబా జెండా**

ఎగరాలి ఎగరాలి శివబాబాజెండా
ఇంటింట ఎగరాలి పరమాత్మ జెండా
రంగురంగులజెండా దివ్యమైన జెండా
రెక్కలిచ్చిన జెండా చిత్రమైన జెండా
ఛత్రఛాయ జెండా
నలువైపుల దిక్సూచి జెండా
అడుగడుగున స్మృతికలిగించే జెండా
అందరికి సుఖశాంతులనిచ్చేజెండా
ఎగరాలి ఎగరాలి ఇంటింట జెండా
రావాలి, రావాలి అందరు
బాబా ఛత్రఛాయక్రింద
అందరూ చేయాలి వందనం
పరమాత్ముని జెండాకు

- బి.కె. ప్రసాదరాజు, భద్రాచలం.

ఆయన ఆత్మలకు తండ్రి అందుకే మేము బాబాతో మాట్లాడతాము కాని సమాధానం లభించదు అంటారు. మనం బాబాతో మాట్లాడుతున్న సమయంలో నేను ఆత్మను పరమాత్మతో మాట్లాడుతున్నాననేస్మృతిఉన్నదా అని గమనించుకోవాలి. రోజంతా ఇదే స్మృతిలో వుంటున్నామా?

అందుకే రోజూ మురళిలో మాటిమాటికి కేవలం మిమ్మల్ని మీరు ఆత్మగాభావించి నన్ను గుర్తుచేయండని బాబా చెబుతుంటారు, రోజంతా శివబాబా! నేను నీవాడిని అంటే ఏమవుతుంది? కాని ఆత్మ అనుకుని పరమాత్మను గుర్తుచేయడం ఒక సెకన్ చాలు. ఆత్మకు పరమాత్మ తప్ప మరెవరూ లేరు. ఆత్మకు అన్నీ ఆయనే కదా. ప్రాప్తి, సంబంధం అన్నీ పరమాత్మతోనే. ప్రాప్తి, సంబంధాలే ప్రపంచంలో ముఖ్యం. ఇంకేం కావాలి? అందుకే ఎలా గుర్తుచేస్తున్నాము, ఏంచేస్తున్నామని గమనించుకోవాలి.

మనమెవరు? నేను శ్రేష్ఠ ఆత్మను, విశేష ఆత్మను అంటే దేహాభిమానం లేదు, కర్మ బంధనా లేదు అందుకే మధ్య మధ్యలో ట్రాఫిక్ కంట్రోల్ సమయంలో, తినేటప్పుడు మనల్నిమనం చెక్ చేసుకుని ఛేంజ్ చేసుకోవాలి. కార్యవ్యవహారంలో వుంటూ కూడా స్వయాన్ని మరిచిపోకూడదు.

పూర్తివారసత్వం తీసుకోవాలంటే మనపైన మనం తప్పకుండా శ్రద్ధ వహించాలి. శ్రద్ధవుంటే టెన్షన్ వుండదు. కార్యవ్యవహారాల్లో సంబంధ సంపర్కాల్లో ఏ కారణం వల్ల ఏంజరిగినా ఎలాంటి సమస్య వచ్చినా ఎందుకు ఏమిటి అనే చక్రంలో శక్తినివ్యర్థంగా పోగొట్టుకో కూడదు.

సంగమయుగం అంటేనే అతీంద్రియసుఖం, ఇప్పుడు లేకపోతే మరెప్పుడూ లేదు. మరల ఈ అవకాశం దొరకదంటే ఎంత శ్రద్ధవహించాలి. ఒక్కసెకన్ కూడా వ్యర్థం చేయక వెంటనే సమస్యను సమాప్తంచేయాలి. డ్రామాలో ఏం జరిగినా బిందువుపెట్టి జరిగిన విషయంనుండి పాఠం నేర్చుకోవాలి.ప్రతిక్షణం అంతిమక్షణంలా భావించాలి. నిర్లక్ష్యం సమాప్తమైతే మాయతో కంగారుపడక జయిస్తామని ప్రతిజ్ఞ చేయాలి. బాబాకు మాయాజీత్ పిల్లలే ఇష్టమనిపిస్తారు. స్వరాజ్యం లేకపోతే విశ్వరాజ్యమూ లేదు. అందుకే స్వరాజ్య అధికారియైతే బాబాప్రేమ లభిస్తుంది. ఆ ప్రేమను అనుభవం చేసుకొని యోగ్యులమైతే బాబా ఆశల్ని పూర్తిచేయగలము.■



# ఫరిస్తా స్వరూపం

*ఫరిస్తా డబుల్‌లైట్ స్వరూపంగా వుంటారు. ఒక ప్రకాశం సదా జ్యోతిస్వరూపం, రెండవది ఎలాంటి గత కర్మల ఋణభారంలేకుండా అతీతమై తేలికయగుట. ఈ విధంగా తమను డబల్‌లైట్ స్వరూపంలో అనుభవం చేసుకోవాలి.*

*ఫరిస్తా అనగా ఏంచేయాలి, ఎలా చేయాలి, మావల్ల కావడంలేదు, అనుకోకుండానే జరిగిపోతుంది అనే మాటలు నోటినుండి ఎన్నటికీ రాకూడదు. వారికి ఏ విషయంలోను కష్టం అనిపించదు. తమను అవతరించిన ఆత్మ శక్తి అవతారంగా భావించనపుడే కష్టమనిపిస్తుంది. 'నేను అవతరించిన ఆత్మను' ధర్మస్థాపనార్థం విచ్చేసిన ధర్మాత్మను అని సదా గుర్తుంచుకోవాలి. ధర్మం అనగా ప్రతి సంకల్పం ధర్మకోసమే. అలాంటి వారినే ఫరిస్తా అంటారు.*

*ఫరిస్తా అనగా బుద్ధి అనే పాదం ఈ దేహమనే ధరణిపైన ఉండరాదు. ఫరిస్తాస్థితి పెరుగుతున్నకొలది ఈ దేహంపైన బుద్ధి అనే పాదం నిలవదు. 'వహ్వా ! నేనెంత గొప్పవాడిని' అనే నషాలో సహజంగానే తనువు మనసులను నాట్యం చేయిస్తుంది. కళ్ళతో చూసినా, చేతులు కదిలించినా, పాదాలతో నడిచినా అంతా సంతోషంలోనే సహజంగా నాట్యం చేస్తున్నట్లు ఉండుటనే ఫరిస్తానాట్యం అంటారు.*

*ఫరిస్తా పాదాలు ఈ ధరణికి అతీతంగా పైన తేలుతూ వుంటాయి. తేలికగా వుండేవారి గురించే వీరు గాలిలో తేలిపోతున్నారు అంటారు. నడవటంలేదు తేలిపోతున్నట్లే. ఫరిస్తాలు దైవీ పరవారం సంబంధం యొక్క బంధంలో కూడా రారు. సోదరీ సోదర సంబంధం లేక అన్య సంబంధం ఏదైనా గాని ఏ దేహధారితోను జోడించక ఒకే శివబాబా సంబంధంలో వుంటారు. తండ్రితో సంబంధం తప్ప మరెవరితోను సంబంధం లేనపుడే ఫరిస్తా అవుతారు.*



దేనినైనా సహించటానికి నీవు ప్రయత్నిస్తున్నావంటే
***సహనం*** ఇంకా నీకు పూర్తిగా రాలేదన్నమాట.
- బి.కె. నిర్వైర్‌భాయ్‌జీ.

సంజయుని కలం నుండి

# యోగంలో సఫలత



గీతలో యోగికి ఎవరూ శత్రువులు వుండరు, వారికి అందరూ మిత్రులే వుంటారని చెప్పబడింది. ఈ ప్రపంచంలో అప్రమత్తంగా వుండాలి. మనం యజ్ఞరక్షకులం. మనవలన యజ్ఞానికి నష్టం జరగకూడదు. మన పురుషార్థం బాగుండాలి. ఈ ప్రపంచంలో అన్నిరకాల మనుషులువుంటారు, మోసం కూడా చేస్తారు. కాని మనకు వారిపట్ల ఎలాంటి శత్రుత్వభావన స్వార్థ భావనలు వుండకూడదు. అప్పడే మనం యోగీజీవితంలో నడవగలం.

మన యోగం ఇతర యోగాల కంటేభిన్నమైంది. యోగమంటే గుర్తుచేయడం, స్మృతిఅని బాబా చెప్పారు. మన స్మృతిని బట్టే దృష్టి, భావన,కర్మ అన్నీవుంటాయి. స్మృతితోనే విశ్వపరివర్తన జరుగుతుందనేది ముఖ్యవిషయం. మన భావనతోనే సృష్టి పరివర్తన జరుగుతుందనే విషయాన్ని ఎవరూ అర్థం చేసుకోలేరు. అందుకే ఈ సృష్టి పరివర్తనకోసం ఎన్నో ఉపాయాలు ఎన్నో మార్గాలను అనుసరిస్తారు.భగవంతుడు సంకల్పంతోనే సృష్టిరచించాడనిచెబుతారు మరి ఆ సంకల్పమేంటి? దేంతో సృష్టి రచించబడింతో తెలియదు.

సంకల్పం అనేది గొప్పశక్తి దీని తోనే సృష్టి పరివర్తన జరుగుతుంది. సంకల్పమనేది సాధారణవిషయం కాదు అలాగే రోజంతా ఎన్ని సంకల్పాలు చేస్తాం కూర్చున్నా లేచినా సంకల్పంతోనే కదా! మనలో మొత్తం కదలిక సంకల్పాలతోనే వుంటుంది.

కల్పం - సంకల్పం రెండింటికి మధ్య సంబంధం ఉంది. కల్పాన్ని కల్పమని ఎందుకంటారు? 5 వేల సం॥ వరకూ మనలో రకరకాల సంకల్పాలు వస్తాయి తరువాత మళ్ళీ అవే పునరావృతమవుతాయి. ఈ సంకల్పాలు నడిచే సమయం 5వేల సంవత్సరాలు. సంకల్పానికి సరిపోయేంత భాగ్యం తయారవుతుంది. మన దగ్గర సంకల్పాలనే అమూల్యమైనధనంవుంది దానితో మనం ఏమేమి చేయగలమో ఆలోచించాలి.

సంకల్పమనే ధనాన్ని వ్యర్థంగా పోగొడుతున్నామంటే దాని విలువ తెలియడంలేదు. అందుకే మన భావనలు మారిపోతున్నాయి. ఒక్కోసారి పవిత్రత ఒక్కోసారి అపవిత్రత. ఒకవ్యక్తి మూడు అడుగులు ముందుకేసి ఏడు అడుగులు వెనక్కివేస్తే దాన్ని ముందుకు వెళ్ళడం అంటారా? మనం యోగం చేసేటప్పడు శ్రేష్ఠ సంకల్పాలు చేసి, రోజంతా చెడు గుణాలు, బలహీనతలు, వ్యర్థ చింతనలో వుంటే ఏంలాభం? మన భావనలు సతోప్రధానమై ఉన్నతంగా దేవీ దేవతలవలె నిర్మలంగా, సంతృప్తిగా ఎప్పడు తయారవుతాయి?

మన దృష్టి భావనలు ఒక్కోసారి ఉత్సాహంగా ఒక్కోసారి చిన్న చిన్న విషయాలకే అలిగి బాధపడుతుంటే మనస్థితి తయారైనట్లా? మనస్థితిలో ప్రగతి లేకపోతే సంతృప్తి ఉండదు. ఎవరితోనైనా మనం అలజడి అయితే వారిపట్ల స్నేహం,ప్రేమ అనేవి వుండవు. మనలోఇంకా ఇవన్నీ హెచ్చుతగ్గులుంటే మనం మనుషుల నుండి దేవతలంఎలా అవుతాము? మన సంకల్పాల విలువను అర్థం చేసుకొని యోగికి ఎవరూ శత్రువులు వుండరనే ముఖ్య విషయాన్ని గుర్తుంచుకోవాలి. మనసు ఒకటి మిత్రులను మనకు నచ్చినవారిని రెండవది శత్రువులను గుర్తు చేస్తుంది. అందుచేత వీరివల్లే నా స్థితిపాడైంది, నాకు నష్టంజరిగింది అనుకుంటారు.

కొంతమంది పరస్పరం ప్రేమతో ఓంశాంతి కూడా చెప్పకోరు కొంత మంది తప్పదు ఎందుకొచ్చిన

గొడవఅని ఓంశాంతి చెబుతారు. మనసంకల్పంలో, భావనలో ఎవరినైనా శత్రువుగా భావిస్తే మనం మునిగిపోయినట్లే. ఈ సంసార మనే సాగరంలో ఈదలేము. ఎందుకంటే మనల్ని తీరాన్ని దాటించేది బాబాస్మృతియే. స్మృతి అనే నావలోనే ఈ జీవనయాత్ర కలియుగీతీరంనుండి సత్యయుగీ తీరానికి చేరుతుంది. మరి వేరే దారేదీ లేదు.

ఎలాఆలోచిస్తే అలానే తయారవుతారంటారు. మనల్ని మనం సరిచేసుకోవాలంటే ముందు మన స్మృతిని సరిచేసుకోవాలి. వికారీ సంకల్పాలతోనే మనం పతనమయ్యాము. ఒకవేళ మన ఉన్నతి జరగాలంటే శ్రేష్టకర్మలు చేయాలి. కర్మలను శ్రేష్టంగా చేసుకోవాలంటే సంకల్పం, భావన స్మృతులను సరిచేసుకోవాలి. అన్నింటికంటే పెద్దవిఘ్నం ఎవరినైనా శత్రువుగా భావించటం. మనకు ఎంతమందిశత్రువులుంటే అంతగా మనసు వారివైపే వెళ్తుంది. శత్రువుల మిత్రులను కూడా శత్రువులే అనుకుంటారు. మనలో ఇలాంటి భావనలుంటే యోగీ ఎలా అవుతాము.

మనం బిందుస్వరూపులమైన ఆత్మలం. ఇందులో వేర్వేరు భావాలు కలిసిపోతే ఎలా? ఈరోజు నుండి ప్రియమైన బాబా ఎవర్నీ శత్రువుగా భావించనని

### కొంచెం ఆలోచించు !

**శ్రేష్టమైన ఆలోచనలతోనే జీవితం అందంగా వుంటుంది...**
**శ్రేష్టమైన ఆలోచనలు స్వమాన్యతవలన ఉత్పతన్నమవుతాయి...**
**స్వమానం జీవితాన్ని శక్తిశాలిగా తయారుచేస్తుంది...**
**ఎలాంటి పరిస్థితిలోనూ శ్రేష్ఠమైన భావనలను వదలిపెట్టకు...**
**నీ శ్రేష్ఠభావనలే నీకు సుఖాన్నిచ్చి,**
**ఇతరుల దుఃఖాలను హరిస్తాయి.**

సంకల్పంచేయండి. మన లోని పంచవికారాలే మన శత్రువులని బాబాచెప్పారు. ఏ వ్యక్తితో మనకు ఎలాంటిగొడవలులేవుఎవరితోను ఇచ్చిపుచ్చుకొనేదిలేదు. ఎవరైనా స్వభావ సంస్కారాలకు వశమై కర్మచేస్తే, ఎవరు చేసింది వారే పొందుతారు. మనమెందుకు చింతచేయాలి?పొరపాటుచేసేవారి కోసం మనమెందుకు ఆలోచన చేయాలి?

యోగీజీవితం పవిత్రం. పరమాత్మ పిల్లల ఆశీర్వాదాలు పని చేస్తాయనుకుంటే ఒకవేళ మనం ఎవరి గురించి అయినా చెడు ఆలోచించినా అదికూడా వారికి తగులుతుంది. మనం బాధ పడతూ ఇంకెవరికైనా దుఃఖాన్నిచ్చే సంకల్పం చేయడమంటే యోగి అయినా లాభమేంటి? మనం యోగంతో సంపాదించుకున్న శక్తిని ఎవరికైనా నష్టం చేయడానికి వినియోగించడంలేదు కదా!

ఇతరులపట్ల ఈర్ష్య, ద్వేషం వైరభావం, కుటిలత్వం ఇవన్నీ చాలా నష్టం చేస్తాయి. మనసులో ఇలాంటి భావాలుంటే యోగంలో బుద్ధిఏకాగ్రంకాదు.సింహాసనంలో రాజు ఒక్కడే కూర్చుంటాడు.అలానే మన మనసనే సింహాసనంలో శివబాబాగాని,శత్రువుగాని ఎవరో ఒకరేవుండాలి. యోగీ అంటే మనస్ఫూర్తిగా పరమాత్మతోనే ప్రీతివుండాలి. ఫలానావాళ్ళు బాధపెట్టి, విసిగించి మోసంచేశారనే భావాలు వుండకూడదు. అందుకే యోగీజీవితంలో అన్నింటికంటే ముందు అందరిపట్ల శుభభావన శుభకామన ఉండాలి.

యోగంలో బిందురూప స్థితిని అనుభవం చేసుకోవాలంటే ముందు మనం సింధువుఅంటే సాగరంలా అవ్వాలి. బాబా సుఖం, శాంతి,ప్రేమ,ఆనందం అన్నింటికి సాగరుడు. అలానే మనంకూడా అందరిపట్ల ఉదారత, శాంతి ఆనందం, ప్రేమసాగరుల్లాఉండాలి. మన మనసు సాగరంలా అన్ని తీరాలకు అతీతంగా వుండాలి.

మన మనసులో ఉత్సాహం లేకపోతే అది జీవితమే కాదు. ఉత్సాహం లేకపోతే పురుషార్థంలో ముందుకెళ్ళలేము. మాటి మాటికి ఇతరులపై ఆధారపడి సలహాలు తీసుకునేవారు అలిసిపోతారు. సదా ఉత్సాహంగా వుంటేనే గమ్యాన్ని చేరుకోగలుగుతారు.

సహయోగానికి యోగంతో సంబంధం వుంది. మనం ఇతరులకు సహయోగియైతే యోగం బాగాకుదిరి మిగతా విషయాలన్ని తొలిగిపోతాయి. యోగి దేనిని ఎక్కువ విస్తారం చేసుకోకూడదు. సర్దుకునే శక్తిని ప్రయోగించాలి. రోజంతటిలో మనసు, బుద్ధిని సర్దుకోక, విస్తారంలో భ్రమిస్తుంటే యోగం సరిగా కుదరదు. అప్పుడు బిందురూప స్థితిని, శక్తిశాలి స్థితిని అనుభవం చేసుకోలేము. మన ముఖ్యవిషయమే యోగం. యోగంలో వికర్మలు వికారాలు సమసి పోతాయి, దివ్యగుణాల ధారణ అవుతుంది. పరమాత్మతో ప్రీతి ఏర్పడి వారసత్వం లభిస్తుంది. అందుకే యోగం కుదరనంతగా విస్తారం చేసుకోకూడదు. యోగీ అవ్వాలంటే ఒకటి సర్ధుకునేశక్తి ఇంకొకటి ఏవిషయమైనా మరచి పోగలగాలి.

చేయవలసిన పనిచేస్తూ అతీతంగా వుండాలి. మనసు పది విషయాల్లో తలదూర్చకూడదు. సర్ధుకునేశక్తి రానంతవరకూ అతీంద్రియసుఖం, జ్వాలారూప స్థితి అనుభవం కావు. స్వయంగా సర్దుకుపోవడం కూడా చాలా గొప్పశక్తి. సర్దుకోలేకపోతే అందరూ మనల్ని విసిగిస్తున్నట్లు అనిపిస్తుంది. అందరితో కలిసి మెలిసి సర్దుకోవడం నేర్చుకోకపోతే సంగమయుగమంతా దుఃఖంలోనే గడిచిపోతుంది అపుడు అతీంద్రియసుఖాన్ని అనుభవం చేసుకోలేము.

రకరకాల స్వభావాలు సంస్కారాలమధ్య ఇమిడిపోయి మనపని మనం పూర్తి చేసుకోగలగాలి, అదే గొప్పతనం. ఇది కలియుగం మనకెవరూ అనుకూలంగా ఉండరు. మనం సర్దుకుపోవడం నేర్చుకోవాలి. అలాకాకపోతే రెండు పాత్రలున్నా శబ్దం వస్తుంది. సర్దుకుపోతే నాలుగు గిన్నెలపైన మూడు, ఆపైన రెండు, ఆపైన ఒకటి, వాటి పైనగ్లాసు ఎంత అందంగా వుంటుంది. సర్దుకుపోతే మన జీవితంలో సుఖశాంతులు వుంటాయి. లేకపోతే మనసులో సంతృప్తి, శాంతి స్థిరంగా ఉండవు. మనలో స్థిరత్వంలేకపోతే యోగం ఎలా కుదురుతుంది? మనం యోగీకావాలంటే శత్రుత్వభావాలు వదలి సాగరంలా ఉదారస్వభావం కలిగివుండాలి. ఉత్సాహంతో సహయోగీ అవ్వాలి. విస్తారాన్ని సంక్షిప్తంగాచేసి అన్ని పరిస్థితుల్లో సర్దుకుపోవటం నేర్చుకోవాలి.■

## జ్ఞానపదులు



దృఢసంకల్పం వుండాలే కాని -
దానిముందు దురదృష్టమెంత .
ఎదురీదే సత్తా వుండాలే కాని -
నీ ముందు విధిరాతకూడా ఎంత .
ఏమి మనుషులు అంతలోనే -
ఎందుకో మరి ఇంత నటనలు .
ఏమి మనసులు భ్రాంతిలోనే -
బ్రతుకుతుంటరు వింతజీవులు .

- బి.కె. ప్రేమ్
మోండామార్కెట్, సికింద్రాబాద్.

# అవ్యక్త స్థితి



● బి. కె. మోహిని బెహన్‌జీ, న్యూయార్క్

బయట ప్రపంచంలో చింత, భయం యొక్క ప్రభావం మనిషి మానసిక స్థితిపైన చాలా వుంది. మనం బాబా పిల్లలం నిశ్చయం, విశ్వాసం, యోగం ధారణలతో సురక్షితంగా వుండి బాబాతో శక్తి తీసుకుంటున్నాం. మన ఆత్మికయాత్రలో ముందుకు వెళ్తున్నా యోగంలో కూర్చున్నప్పుడు భిన్నభిన్నస్థితుల సాధన అవసరం. ఏ స్థితిని అనుభవం చేసుకోవాలన్నా రోజంతటిలో మధ్య మధ్యలో సాధనచేస్తూ ఆ స్థితిని తయారు చేసుకోవాలి. ఆస్థితి తయారైతే మనం జాగృతం చేసుకోగలం. ఈరోజుల్లో బాబా చాలా రకాల స్థితుల్ని సాధన చేయమని చెబుతారు.

ఐదు స్వరూపాల సాధనలో అనాది స్వరూపస్థితిముఖ్యం. ఎందుకంటే అనాది స్వరూపంలో ఆత్మ పవిత్రం, శాంతస్వరూపం, ప్రేమస్వరూపం. ద్వాపర కలియగ సంస్కారాలు మాటల్లో కర్మల్లో భావన మరియు దృష్టిలో ఏదో విధంగా తమ ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ఎంత వీలైతే అంతగా అనాదిస్వరూపాన్నిసాధనచేయాలి.

అనాది స్వరూపంలో ఎలాంటి కర్మల ఖాతాలు బంధనాలు లేవు. ఎలాంటి సంస్కారాలు లేవు. అనాది స్వరూపాన్నే బీజరూపస్థితి అంటారు. బీజంలోనే అన్ని ఇమిడి వుంటాయి. అంటే మనసు, బుద్ధి సంస్కారాలు శాంతంగా వుండాలి. ఎలాంటి అలజడి వుండకూడదు అదే బీజరూపస్థితి. శాంతి, ప్రేమ సంస్కారాలు పుణ్యకర్మలు ఏది నింపుకోవాలన్నా బీజంలోనేనింపుకోవాలి. బీజాన్నిబట్టే ఫలం వస్తుంది. బీజంఅంటే శాంతస్థితి.అన్నీ ఆత్మలో ఇమిడిపోతాయి. అమృతవేళ బీజరూపస్థితిని అనుభవం చేసుకోలంటే దేహభ్రాంతినుండి అతీతమవ్వాలి. ఈ శరీరం మనకొక రథం దీనితోనే కర్మచేయాలని మనకుతెలుసు. నేను కర్మయోగినే కాక నా స్థితిబీజరూపస్థితి అశరీరిస్థితి. సంపూర్ణస్థితిని చేరుకోవాలంటే అవ్యక్త స్థితిలో వుండాలని బాబాచెబుతారు.

అనాది స్థితిలోవుంటే వ్యక్తంలో రావడం తగ్గిపోతుంది. లేకపోతే దృష్టి, భావన, మాటలు అన్నీ వ్యక్తంలోనే వుంటాయి. కర్మయోగి అవ్వాల్సిందే మనం వినాల్సిందే అన్నీ చూడాలి,చేయాలి. అన్ని చేస్తూకూడా బీజరూపస్థితిలో వుండటంతో అవ్యక్తస్వభావం తయారవుతుంది. చూస్తుకూడా సంకల్పం చేయాల్సిన అవసరం లేకపోతే మనమెందుకు ఆలోచించాలి? రకరకాల స్వభావ సంస్కారాలతో ఎవరిపాత్ర వారు అభినయిస్తున్నారు. ఇలా జ్ఞానాన్ని వాడుకుంటూ అవ్యక్త స్థితిని తయారు చేసుకోవాలి.

బాబా ఎలాంటిపరిస్థితి వచ్చినా సైలెన్స్‌లో వెళ్ళిపోయేవారు. బాబా సైలెన్స్‌లో లైట్ మైట్ హౌస్ స్థితిలో కూర్చునేవారు ఆయనముందుగా ఎలాంటి కఠిన పరిస్థితుల్లోనైనా ఏం చేయాలని స్పష్టంగా డైరెక్షన్ ఇచ్చేవారు. పరిస్థితి చాలా సహజంగా వెళ్ళిపోయేది, ఇదంతా బాబా సైలెన్స్‌పవర్, అవ్యక్తస్థితి, అంటే వ్యక్తభావంనుండిఅతీతంగా వుండుట.

ఒక పరిస్థితిలో మేము బ్రహ్మా బాబాను చూశాము. బాబా తన గదిలో డీప్‌సైలెన్స్‌లో కూర్చున్నారు అందుకే బాబా అవ్యక్తమైన తరువాత కూడా శాంతిస్తంభం తయారుచేశారు.బాబాసైలెన్స్‌శక్తితో ప్రతి విషయాన్ని సరిచేసేవారు. మేము నిమిత్తంగాచేస్తే బాబా చేయించేవారు. ఎవరు ఎలాంటి ప్రశ్నలు సంశయాలతో బాబా ముందుకు వెళ్ళినా, బాబా అవ్యక్త రూపాన్నిచూసి ఏమీ అడగాలని

# కాలజ్ఞానం

అసాధ్యం కాల చక్రంలో ఏ ఆత్మకైనా, జన్మ రాహిత్యం
వ్యర్థం మోక్షానికై చేయు పురుషార్థం ఆదిమధ్యాంతం
అజన్మ, అభోక్త ఒక్కడే సృష్టిలో పతితపావన పరమాత్మ
సృష్టిచక్రంలో ఒక్క జన్మయినా తీసుకోవాల్సిందే ప్రతి ఆత్మ
తీసుకుంటూ జన్మలు దిగాల్సిందే ప్రతి ఒక్కరూ క్రిందికి
కోటిలో కొందరిదే భాగ్యం కల్పాంతంలో వెళ్ళడానికి పైకి
దిగేవారు ఎక్కేవారు కలవాల్సిందే ఏదో ఒక సోపానంలో
ఋణాలు తీరే సమయమిదే పెంచుకున్నవి జన్మజన్మల్లో
ఈ రహస్యం అర్థం కానిదే అలజడి ఆగదు మనసులో
త్రికాలదర్శులైతేనే పొందగలం జీవన్ముక్తి క్షణంలో
ప్రతిదానికీ ఉంది ఓకారణం తెలిస్తే సులభం నివారణం
అంతా మనం మార్చలేం కాలాతీతం కాదు ఏదృశ్యం
మార్పు సహజం అనునిత్యం అనేదే విశ్వనియమం
అంతమై మాయారాజ్యం రాకతప్పదు దేవతల రాజ్యం
చింతెందుకు ఏతెంచెనుగా మార్గదర్శియై పరమాత్మ
అడుగిడిచూడు ఆ మార్గంలో ధన్యమౌతుంది జన్మ

- బి.కె. గోపాల్, డోన్,కర్నూల్.

పించేదికాదు. సమాధానం దొరికేది. మనంకూడా అవ్యక్తస్థితి, నిశ్చింతస్థితిని తయారు చేసుకోవాలి. అవ్యక్తస్థితిపై శ్రద్ధవుంటే కర్మయోగియైనా వ్యక్తభావం వుండకూడదు. బాహ్యముఖతలో రాకూడదు. అంతర్ముఖీ స్థితిలో వుంటేనే అవ్యక్తస్థితిని తయారు చేసుకోగలం. బాబాఅంతిమంలో విస్తారాన్ని ఎక్కువ ఇష్టపడేవారు కాదు. ఏ విషయమైనా రెండు నిమిషాల్లో అర్థంచేసుకునేవారు.

వ్యక్తభావంలోవుంటే ఇంకా మాట్లాడాలి, వినాలి అనిపిస్తుంది. బాబా అవ్యక్తస్థితి తయారవుతున్నపుడు వినడం మాట్లాడటం అంతా సారస్వరూపంలో వుండేది. మనంకూడా అవసరంలేకుండా విస్తారంలో ఎందుకు వెళ్ళాలి ఎక్కువ మాట్లాడితే కూడా శక్తి వ్యర్థమవుతుంది. విస్తారాన్ని సారరూపంలో తెచ్చి అవ్యక్తస్థితి అనుభవంచేసుకోవాలి. అదీ కూర్చునికాదు దీన్నే ఫరిస్తా స్వరూపం అంటారు.

ఫరిస్తాఅంటే ఎక్కడ ఏ సేవ చేయాలంటే ఆ సేవచేసి వస్తారు. బుద్ధి ఎక్కడాఆగదు. కర్మేంద్రియాలను ప్రయోగిస్తూ కూడా లైట్ మైట్‌స్థితిలో వుండాలి. ఈ రోజుల్లో బాబాపిల్లలుస్థిరంగా ఒకేవిధమైన స్థితిని తయారు చేసుకోమని చెబుతున్నారు స్థిరంగా వుంటే ఎందుకు,ఏమిటి,అనేది వుండదు. డ్రామాపై పూర్తి విశ్వాసం వుంచి డ్రామా కళ్యాణకారి అనే భావన వుంటే స్థిరమైనస్థితి తయారవుతుంది అప్పుడు సంతృప్తిగా వుంటాము. మనముందుకొచ్చిన దృశ్యం కార్టూన్, సైడ్‌సీన్ అనుకోవాలి. పరిస్థితి అకస్మాత్తుగా వస్తుందని బాబా చెబుతూనేవున్నారు ఇప్పుడు మనస్థితిని స్థిరంగా వుంచుకొని బాబాను ఏదో ఒక స్వరూపంలో స్మృతిచేస్తూ ఒకేవిధమైనస్థితిని తయారు చేసుకోవాలి. కేవలం కూర్చునికాదు కర్మయోగీస్థితిలోవుండి ఒకే రసానుభూతిని, భిన్న స్థితులను సాధనచేస్తూ నిజజీవితంలో స్థిరమైన స్థితిని ఏర్పరచుకోవడం అవసరం■



ప్రేమపూర్వకమైన ఆదేశంతో విద్వేషం కలుగదు. దీనివలన వ్యక్తి *మహనీయుడు* అవుతాడు.

- బి.కె. బ్రిజ్‌మోహన్ భాయ్‌జీ.

అంతరంగం శీర్షిక

# క్షామం

● బి. కె. సాంబమూర్తి, పరకాల, వరంగల్.

వర్షాలులేక ఎండలు మండి పోతున్నపుడు, రైతన్న పొలాలుఎండిపోతున్నపుడు కలిగే కరువు, కాటకాలను క్షామం అని అంటాము. అతివృష్టి, అనావృష్టి వల్ల కళకళలాడే పాడిపంటలు పాడైనపుడు క్షామం వస్తుంది. నూతనప్రపంచం రాబోతున్నపుడు పాత ప్రపంచం పరివర్తన అయ్యే సమయంలో ప్రకృతి తనవంతు సాయం చేయడంలో ఓ భాగమే క్షామం. విత్తనాలు లేనపుడు సమయానికి వానలు కురిస్తే అది రైతుకు క్షేమదాయకం, క్షామం ఏర్పడినపుడు క్షామనివారణకోసం పంటలకు పట్టి పీడించే పురుగుల నివారణకోసం పురుగుమందులు వేయడం పరిపాటి.

వర్తమాన కాలంలో క్షామం అంటే కరువు కాటకాలు పంట పొలాలకేకాదు.యావత్తు దేశానికే, కాక చెప్పాలంటే ప్రపంచానికే క్షామం ఏర్పడింది. ఈ క్షామం కేవలం పురగుమందులతో నివారించలేము. ఎందుకంటే ఈ క్షామం సామాజిక, విద్యా,వైద్య, రాజకీయ, ఆర్థిక రంగాలకు సంబంధించినది. సమాజంలో మనుషులకు కావలసిన కనీస శాంతిసౌఖ్యాలు, మానసిక ప్రశాంతతలు కరువయ్యాయి. విద్యా రంగంలో విలువలులేని విద్యా విధానంవల్ల ఆ చదువు కేవలం ఆర్థికవసరులకే పరిమితమై, లక్షల రూపాయలు ఫీజులు చెల్లించి చదువు కొంటున్నారు. అంటే వైద్య రంగం వ్యాపారంగా మారిందన్న మాట.

చదువుకోవడం అంటే అది మానసిక పరిపక్వత మానవతా విలువలు మనిషి మనసులో నిండుగా ఉంటాయి. 'చదువు కొంటున్నారు' 'చదువుకోవడంలో' తేడావుంది అయితే విలువలకు క్షామం కలుగుతుందన్న మాట వేల రూపాయలఖర్చులు అయ్యే వైద్య చికిత్సలకు లక్షలు,కోట్లుదోచుకొని చివరికి శవాన్నిఅప్పగిస్తున్నారు.

శివస్మృతిఅనేది కరువైనపుడు విలువలులేనివైద్యం అందుతోంది. ఇక ఆర్థికరంగం గమనిస్తే కేవలం భౌతికసుఖాల లాలస, వస్తువైభోగాల కోసం ఆర్జించడమే ప్రధాన లక్ష్యంగామారి, డబ్బుకుమాత్రమే విలువ వుందనుకొంటున్నారు. కాని సంపాదించే విధానంలో మానవత్వానికి క్షామం ఏర్పడిందనేచెప్పాలి.ఇకపోతే రాజకీయ రంగం రణరంగమే! మరి పంట పొలాలకు క్షామం కలిగితే పురుగు మందులున్నవి. అలాగే సమాజ క్షేమం కోసం, మానవాళికి కలిగిన శాంతిసుఖాల క్షామాన్ని తొలగించుటకోసం కావలిసింది ఆధ్యాత్మిక చింతన అవసరం.

పొలంలో విత్తనాలతో పాటు ఎరువులువేసినట్లుగా ఈ అనంతమైన సమాజమనే పొలంలో ఆత్మ పరమాత్మల జ్ఞానమనే ఎరువులు వేయాలి. ప్రతిరోజు ఆత్మ మనన చింతన అనే సేద్యం చేస్తూ ఆత్మ చింతనతో జ్ఞాన సముపార్జన చేయడం అవసరం. దీనికి రాజ యోగమనే చికిత్స అవసరం. ఈ రాజయోగకేంద్రాలు ప్రతి పట్టణంలో వున్నాయి.

జీవితమనే పంటపొలానికి సంస్కారాలనేవిత్తనాలు జ్ఞానమనే ఎరువులు వేయడమే క్షామ నివారణకు చికిత్స. పురుషార్థంలో ఆటంకాలు కలుగకుండా సూక్ష్మ వ్యర్థమైన ఆలోచనలనే క్రిమికీటకాలు పట్టి పీడించకుండా యోగము, ధారణ అనే చికిత్సలు తప్పనిసరి.సదా జ్ఞానవర్షంతోనే క్షామ నివారణ అవుతుంది.■

**చెప్పుకోండి చూద్దాం !**

**పైనొక పలక, క్రిందొకపలక,**
**పలకల నడుమ**
**మెలికల పాము. ఏమిటది?**

సమాధానం ఇదే సంచికలో...

# మురళీధరుని మురళి

భక్తులు శ్రీకృష్ణుని మురళీధరుడని, ఆయన మురళీ వింటూ గోపగోపికలు మైమరచి పోయేవారని అంటారు. యధార్థమైన మురళీరహస్యం ఇప్పడు జ్ఞానసాగరుడైన పరంపిత పరమాత్మ ద్వారా అర్థమవుతోంది. పరమాత్మ ఈ సాకార బ్రహ్మ తనువు ద్వారా ఉచ్ఛరించిన మహావాక్యాలే మురళీ అని చెప్పారు. ఈ మహావాక్యాలే ఆత్మలను ఆకర్షిస్తాయి. పరమాత్మ యొక్క జ్ఞాన మురళీ అనంతమైన గుహ్య రహస్యాలతో పరిపూర్ణమైంది ఈ మురళీ ఆత్మలను పరమాత్మ ప్రేమతో ఆకర్షించి ఈ ప్రపంచ ఆకర్షణల నుండి అతీతంగా చేసి అతీంద్రియ సుఖానుభూతిని కలిగిస్తుంది.

బాబాను ఇంద్రజాలికుడు అంటారు. బాబా మురళీలో మనుషలను దేవతలుగా చేసే ఇంద్రజాలం వుంది. సంలగ్నత వుంటే విఘ్నాలు రావు. మురళీపట్ల ప్రీతివున్నవారు ఎలాంటి విఘ్నమైనా సహజంగా దాటగలుగుతారు. ఒక్క మురళీ, చదువు, ప్రేమ మరియు పరివారంప్రేమ ఒక కోటలా తయారవుతుంది. కోటలో వుండేవారు చాలా సురక్షితంగా వుంటారు.

మురళీ చేయూతవంటిది దీని ఆధారంగా ఎలాంటి లోపాలున్నా సరి అవుతాయి. ఈ ఆధారమే మనల్ని పరంధామానికి స్వర్గానికి కూడాచేర్పిస్తుంది.మురళితో ప్రేమ స్నేహంవుంటే మురళీధరునితో వున్నట్లే. సత్యమైన బ్రహ్మావత్సలను మురళితోనే గుర్తించగలం. శివబాబా బ్రహ్మాద్వారా చదివిస్తున్నారు. గతకల్పంలో కూడా ఇలానే చదివించారు. అందరికి ఆధారం మురళీ, మురళీలోనే శ్రీమతం లభిస్తుంది. అందుకే మురళీ ఎప్పుడూ మిస్‌చేయకూడదు. ఈ చదువు బాగా చదువుకుంటే వారసత్వం లభిస్తుంది. చదువుకోకపోతే పదవితగ్గిపోతుంది. బాబా ఇచ్చిన జ్ఞానంతో మనం ఉన్నత కళల్లోకి వెళతాం. మనం జీవించి ఉన్నంతకాలం జ్ఞానామృతం తప్పకుండా సేవించాలి.

అవ్యక్తబాప్‌దాదా శివబాబా సాకారంగా వచ్చి చెప్పిందే మురళీ అంటారు, ఇప్పడు అదే రివైజ్‌కోర్సు జరుగుతుంది. అందుకే ఈ రివిజన్‌పై ఎంత శ్రద్ధవహిస్తే అంత ధారణఅవుతుంది. ఈ సంగమయుగీ జీవితంలో సత్యమైన సుఖానుభూతి అవుతుంది. ఈ జీవన సఫలతకు ఆధారం మురళీ, మధువనం. ఈ రెండింటి విలువ తెలిపినవారికి ఈ సంగమయుగీ జీవితం పరమానందం అనిపిస్తుంది. వారెప్పడు వినాశనం

## దసరా



రాక్షస సంహారంచేసి
ఇంద్రియాలను నిగ్రహించుకునే దశరథులుమహారథులు
ఇష్టదేవీల ఉత్సాహ ఉత్సవ పండుగ దసరా
ఆధ్యాత్మిక స్నేహక్రాంతి ఆత్మికముఖమండల దివ్యవర్చస్సులో
వరదానాలను ఇచ్చే శివశక్తుల వైభవపండుగ
మన్మనాభవ అనే వజ్రకవచ ధారణతో దర్శనమిచ్చే దుర్గాదేవీల పండుగ
తియతియ్యని జ్ఞానరసాన్ని పంచే రాజ రాజేశ్వరీల పండుగ
నూతనశక్తితో పావన సంకల్ప జ్యోతులను వెలిగించిన
సర్వోత్తమ విజయా పాండవుల పండుగ
ప్రేమ స్నేహాలతో మాయను మాయ పుచ్చి
అంతరికశక్తితో జీవితాన్ని పరమాత్మునికి అర్పణచేసే పండుగ
కల్ప కల్పం విజయానందాన్ని పొందే విజయదశమి పండుగ

- బి.కె. ఆండాళ్, చీరాల, ప్రకాశం.

కోసం ఎదురుచూడరు.

సదా సంగమయుగీ బ్రహ్మా వత్సలు తమ కర్తవ్యంచేస్తూ జీవితంలో సుఖానుభూతిని పొందుతారు. ఆలోచిస్తే మనకు ఈ రివైజ్ మురళిలో అనేకానేక గుహ్య రహస్యాలతో కూడిన విషయాలు లభిస్తాయి. సంపూర్ణత సంపన్నత అనే గమ్యాన్ని చేరుకోవాలంటే, సదా జీవన్ముక్త స్థితిని అనుభవం చేసుకోవాలంటే రివైజ్‌కోర్సుమురళి అవసరం.

ఇప్పుడు సాకారమురళిల రివిజన్‌తోపాటు అవ్యక్తబాప్‌దాదా మురళికూడా రివైజ్ అవుతుంది. దానిగురించి కూడా ఆలోచిస్తే గతంలో బాబాచెప్పిన విషయాల్ని ధారణ చేయడంలో మనమెంత సఫలీకృతులమయ్యాము,ఇంకెంత పురుషార్థం చేయాలి. ఈవిధంగా రివైజ్ కోర్సుకు ఎంత విలువుందో అర్థమవుతుంది.

జ్ఞానం, శక్తి, దివ్యబుద్ధి ఈ మూడు స్థిరంగా వుండాలంటే మనకు ఏవిషయంపై శ్రద్ధ ఉండాలి? రివైజ్‌కోర్సు మురళిలను చక్కగా రివిజన్ చేయాలి. మనం తెలుసుకోవలసిన విషయాలు చాలా వున్నాయి. తప్ప ఒప్పలను తెలుసుకుని సరైన కర్మ చేయనంతవరకూ సంపూర్ణ జన్మసిద్ధ అధికారం లభించదు.

డ్రామానుసారంగా రివిజన్ జరగడానికి కారణం మనమింకా ఆచరణల్లోకి రాలేదు. వింటున్నాం వినిపిస్తున్నామే కాని జీవితంలోశక్తి నింపుకోలేదు. ఈ రివైజ్‌కోర్సు పాత వారిని శక్తిశాలిగా తయారు చేస్తుంది. క్రొత్తవారిని కూడా శక్తిశాలిగా చేసి వారసత్వానికి అధికారులుగా చేస్తుంది. మీలో ఉన్న లోపాలను సరిచేసుకోవడం కోసం మాటిమాటికి శ్రద్ధతో రివైజ్ చేయాలి. ఈ రివిజన్‌తో సంస్కార స్వభావాలను పరివర్తన చేసుకోగలుగుతాం.

ఈ రివైజ్ కోర్సులో అమృతవేళ గురించి ఎక్కువగా చెప్పబడుతుంది. అమృతవేళ మన ఆత్మను అమృతంతో నింపుకుంటే రోజంతా మనకర్మలు కూడా అలానే వుంటాయి.■

# క్రోధం

మాయకు వశమైన క్రోధి పరమాత్ముని కార్యానికి విరోధి
క్రోధికి కాదు జ్ఞానధారణ జీవనాన్ని చేసుకోలేరు సుధారణ
క్రోధమున్న వారిలో అలజడిఆగదు జీవనం సాఫీగా సాగదు
క్రోధి గ్రహించలేడు యధార్థం చేసుకుంటూ అపార్థం ప్రతిమాటలో పెడార్థం
క్రోధం జీవనంలో ఎదగనివ్వదు నలుగురి జతలో పొదగనివ్వదు
క్రోధి ఆత్మికశక్తిని ఆవిరిలా వ్యర్థంచేసుకుంటాడు తనఊపిరి
చేయరు ఆవగింజంత కూడ సహనం లోలోపల ఎప్పుడు దహనం
క్రోధంతోనే బుద్ధి భ్రష్టం దానితో చేసుకోరు ఏది స్పష్టం
సమయం సంకల్పం శ్వాస అంతా నష్టం
క్రోధము స్వయాన్ని కాల్చును ఇతరుల సుఖాన్ని పీల్చును
క్రోధమే హింస అది ఉన్నంతవరకు కాలేము హంస
క్రోధము చెడిపేయును శారీరిక మానసిక ఆరోగ్యం
కోల్పోయేలా చేయును జన్మ జన్మలకు సౌభాగ్యం
క్రోధి మాటలు ఇతరుల మదిని చేస్తాయి పెట్టేలాగ కంటతడిని
జ్ఞానయోగాల బలం ఉంటే రాల్చవు నయనాలు అశ్రువులు
పరుగెత్తిపోగలవు లోలోపలి వికారాలనే శత్రువులు
అర్థంచేసుకోండి ఈ సృష్టినాటకంలో ఏ సన్నివేశం కాదు పొరపాటు
చూసుకోవాలి జాగ్రత్తగా జీవితం కాకుండా నగుబాటు
21 జన్మలకు పొందేలా జరుగుబాటు

- బి.కె.వేణుగోపాల్, నంద్యాల, కర్నూల్.



# హెచ్చరిక

నేటి భౌతిక వాద సామాజిక వ్యవస్థలో విరోధభావన, పోటీ, ప్రదర్శన మరియు ప్రకటనలయొక్క గొప్పతనమే నడుస్తున్నది. వ్యక్తి తన నైతికవిలువలను సత్త్వవర్తనను మరియు మానవత్వాన్నికూడావిస్మరించి తండ్రిలేడు, అన్నలేడు అన్నింటికన్నా, అందరికన్నారూపాయేగొప్ప అనే స్వార్థాన్నే జపించడం కనిపిస్తున్నది. భౌతిక ప్రాప్తులకోసం సాధనాలు, ప్రకటనలు,ప్రదర్శనలు మొదలైనవాటిపై ఆధారపడవలసి ఉంటుంది.

కాని ఆధ్యాత్మిక పురుషార్థి దీనికి పూర్తి విరుద్ధంగా అంతర్ముఖులై ప్రదర్శనలకు దూరంగా సాధనాలపై ఆధారపడే బదులు సాధన యొక్క లోతుల్లోకి వెళ్ళాలి. అతడు సూక్ష్మంగా ఆత్మదర్శనం చేసుకొని తన పురుషార్థాన్ని శ్రేష్ఠ మార్గంవైపు తీసుకొనివెళ్ళాలి. ప్రాపంచిక కోరికలను మార్చుకొని ఆధ్యాత్మిక ప్రాప్తులలో సంతృప్తిగా ఉంటూ భౌతిక ప్రపంచంలోని పరుగులను వదలి ఆంతరంగిక యాత్ర వైపు ముందుకుసాగాలి.

అందరూ నా పనులను చూసి మహిమచేయాలి, నా మాటలకు విలువనిస్తూ అందరూ నేను చెప్పేది ఎందుకు అర్థంచేసుకోరు. ఒకరోజు తప్పక తెలుసుకుంటారు. నేనెవరినో తెలుసుకునేలాచేస్తాను ఈ చూపించేఅలవాటు ఒక అణచి వేయబడ్డ అహంకారి దెబ్బ తిని బుసకొట్టే అసమర్థుడైన వృద్ధ సర్పం లాంటివాడు.

ఈ విధానం రెండు చరిత్రల కుత్సిత భావనకు జన్మనిస్తుంది. వ్యక్తి లోపలినుండి ఒకవిధంగా, బయటికి మరోవిధంగాకన్పిస్తాడు. ఇలాంటి వ్యక్తిత్వం సత్యతకు కోసుల దూరం. సజ్జనత్వమనే ముసుగులో అతడు ఒక తోడేలు లాంటివాడు.అతనికి అందరూభయపడి అనుమానిస్తూ రక్షించుకోవాలని కోరుకుంటారు. అలాంటి వ్యక్తి అందరి ప్రేమ గౌరవాలనుండి పూర్తిగా వంచింపబడతాడు. ఈ మారువేషంతో ప్రవృత్తిలో నడుస్తూ అతడు ప్రేమ, గౌరవం, ప్రఖ్యాతి, విజయమనే నీడను పట్టుకునే ప్రయత్నం చేస్తాడు. చివరికి నిరాశతో భగ్నహృదయుడు కావడం తప్ప ఏమీ లభించదు.

పుష్పం తనసుగంధాన్నిమహిమ చేస్తూ తిరుగుతుందా? మేఘాలెంత సూర్యుని కప్పివేసినప్పటికీ సూర్యుడు తన వెలుగునిస్తూనే ఉంటాడు. గుణవంతులెపుడూ తమ గుణాల డోలు వాయించుకోరు.వారు ఎక్కడున్నా గుణాల సుగంధం చెప్పకనే వెదజల్లుతుంటారు.

ప్రశంసించబడాలనే కోరిక మనసుమనం ప్రదర్శించుకునేందుకు ప్రేరేపిస్తుంది. ప్రదర్శించుకోవడం, ప్రత్యక్షం కావడం కూడా చాలా గొప్పకళ. కాని వ్యక్తి స్వార్థపరుడైనపుడు అతడు ఎవరి మంచిచెడుల గురించి లెక్క చేయడు. ఏదో ఒకవిధంగా శ్రమ పడకుండా ప్రశంసలు పొందాలనుకుంటాడు. చౌకబారు పేరు కీర్తి పొందడం కోసం అన్ని విధాల ప్రయత్నింస్తాడు.అలాంటపుడుకొంత వరకే ప్రశంసలు పొందగలుగుతాడు, కాని యోగ్యతలేకుండా పొందినప్రశంస ఎక్కువకాలం, నిలబడదు, మనసుకు సుఖ సంతోషాలను ఇవ్వజాలదు. కొన్ని



ప్రపంచంలో మన సమస్యలు పెరుగుతుంటాయి. కనుక వాటిని ఎదుర్కొనటానికి శక్తిని పెంచుకోవటం ముఖ్యం.

- బి.కె. కరుణా భాయ్‌జీ.

పరిస్థితులలో గౌరవానికి బదులు అవమానం, కీర్తికిబదులు అపకీర్తికి పాత్రుడవుతాడు. ప్రశంస పొందాలన్నకోరిక వ్యక్తిని వ్యాకులపడేలాచేస్తుంది.

అతని సమయం సంకల్పం మరియు సామర్థ్యం అన్నీ వ్యర్థమై పోతాయి. లోకుల ప్రశంస పొందాలంటే లోకానికి సేవ చేయడం మంచిది. అసత్యమనే అహంకారం యొక్క ముసుగు తొలగించుకొని వినయంతో లోకకళ్యాణం చేసే ప్రయత్నం చేయాలి. ప్రశంస దప్పికలాంటిది కాని అందుకోసం కృషితోపాటు తగిన ప్రయత్నం చేయాలి. కీర్తిలభించకపోయినా మన కర్తవ్యమార్గంలో చలించరాదు. నిజంగా మనకు కీర్తి లభించాలంటే మనం ఇతరుల గుణాలను ప్రశంసించడం నేర్చుకొని, ప్రశంసనీయమైనకార్యం చేయాలి. అంతేకాని తననుతాను ప్రశంసించుకుంటూ ఇతరుల బలహీనతలను బయట పెట్టరాదు. ఆధ్యాత్మిక మార్గంలో నడిచేవారు వ్యర్థ ప్రదర్శనల నుండి జాగ్రత్తగా ఉండాలి.

సాధనా మార్గంలో రెండవ పెద్ద ఆటంకం పరదర్శన. ప్రవృత్తి సామాజిక పారివారిక పరిధిలో ఈ వ్యవహారం ఎక్కువ పరుషంగా మాట్లాడడంలో కనిపిస్తుంది.చాలామందిలో ఇతరుల దోషాలనుచూసే ఈ అలవాటుకు మూల కారణాలు దేహాభిమానం పరచింతనలే. తమనుతాము స్వచ్ఛమైనవారుగా భావించి ఇతరుల దోషాలను ఎత్తిచూపడం వంటి ఈ పరచింతన పరదర్శనలే పతనానికి మూలం. మనసులో ఎలాంటి చిత్రం ఉంటుందో అలాంటి చరిత్ర తయారవుతుంది. అలాంటివారు సద్గుణాలనేమానస సరోవరంలో ముత్యాలు ఏరుకునే బదులు దుర్గుణాలనే కంకర రాళ్ళతో ఒడిని నింపుకుంటారు. హంసలా పాలు, నీరు తేడాలు తెలుసుకునేవివేకవంతులవడానికి బదులు కొంగల్లా మురికిని స్వీకరిస్తారు. మన మనసనే మందిరంలో ఈశ్వరునికి ప్రేమతో దివ్యగుణాలనే జ్ఞానపుష్పాలను అర్పించాలి. కాని ఇతరులు వదిలి వేసిన అవగుణాల చెత్తను కాదు. ఇతరుల మురికితో మనమనసును ఎందుకు మురికి చేసుకోవాలి. మనలక్ష్యం ఇదేనా దీని వలన నాకేం లభిస్తుందని మనలో మనం మాట్లాడుకోవాలి.ఈ నీది, నాది యనే చిక్కులు పరచింతనయను సాలెగూడులో చిక్కుకున్న జీవితం సమాప్తమై చివరకు ప్రాప్తికి బదులు పశ్చాత్తాపం మాత్రమే మిగలుతుంది.

ఖాళీ మనసు దయ్యాలకు నిలయం. కావున పనిలేనివారు కొందరు పరస్పరం అనవసర విషయాలలో కలుగజేసుకుంటారు. వారు మనసులో కథలల్లి ప్రచారం చేస్తారు. వారివద్ద తమ పరిచితులు పక్కింటివారు, బందువులు మొదలైన వారిగురించిన పూర్తి సమాచారం ఉంటుంది.

మిగతా ....28వ పేజీలో...



*సంతృప్తిగలవారు మంచి పేరు పొందుతారు. అంటే అతను తన విజయాల మధురతను తన మంచితనంతో పెంచుకోగలడు. అసంతృప్తిగలవ్యక్తి ఉన్న వాటిని పెంచుకోవటం కాదు కదా అసలు ఉన్నదాన్నే పోగొట్టుకుంటాడు. అతనిలో సంతోషం, దివ్యత్వం లేనందున తనకున్న దానికి విలువ ఇవ్వలేడు. తనకు ఉన్నది కొంచమే అయినా మాటలలో ఎప్పుడూ ఆ మంచి గురించి గొప్పగా గౌరవంగా మాట్లాడడు.సంతృప్తిగల వ్యక్తిలో ఒక్కమంచి విషయమున్నా అతడు దానిని గౌరవిస్తూ తన మాటలు, చూపులలో ఎంతో గొప్పగా ఉంటాడు. ఆ మాటలు ఎవరు విన్నా ఎంతో ఉత్సాహాన్ని పొంది అతని సాంగత్యంలోనే వుంటారు.*

**– రాజయోగిని సంతోష్ బెహన్‌జీ.**



# అలౌకిక అనుభవం



● బి. కె. ఆత్మప్రకాష్ భాయ్‌జీ, మౌంట్‌ఆబూ.

నేన్ను నేనుపదమాపదం భాగ్యశాలిగా అనుకుంటాను. విశ్వంలోని కోట్లలో కొద్ది మంది ఆత్మల్లో నాకు ఈ సృష్టి ఆదిపిత సాకారసృష్టికర్త ఆదిదేవుడు ప్రజాపిత బ్రహ్మా సాన్నిధ్యంలో ఉండే శ్రేష్టభాగ్యం లభించింది. ఆ తేజోమయ ఆధ్యాత్మికప్రకాశం, అయస్కాంతంలా ఆకర్షించే వ్యక్తిత్వం, పరంపిత శివపరమాత్మ భాగ్యశాలి రథం పితాశ్రీ సాంగత్యంలోగడిపిన రోజులు, ఆయన శ్రీమతం ద్వారా చేసిన సేవలు, అడుగడుగులో లభించిన అమూల్య శిక్షణల స్మృతి మానస పటలంపై నిత్యం తాజాగానే ఉన్నాయి.

ఇది1957వసం॥నాటివిషయం. బ్రహ్మాబాబా ఢిల్లీ రజోరిగార్డెన్ సేవాకేంద్రంలో వున్నారు. నేను 21 సం॥ ల వయసులో ఇంజనీరింగ్ విద్యార్థిగా మొదటిసారి బాబాను కలుసుకోవడం జరిగింది.అచట ఉదయాన్నే ఈశ్వరీయ మహావాక్యాలువిన్నాను.బాబా నాతో అబ్బాయీ! ఈ చదువు పనికి వచ్చేది కాదు, ఏదైనా వ్యాపారం చేయమన్నారు. ప్రియమైన బాబా అమూల్య మార్గదర్శన విని సంతోషంగా ఇంటికివచ్చి బాబాకు ఇంగ్లీషులో ఉత్తరం వ్రాశాను. దానికి బాబాకూడా ఇంగ్లీషులోనే సమాధానం వ్రాశారు. బాబా నేను ఇంజనీయర్నై భవన నిర్మాణం చేయాలనుకోవటం లేదు కాని విశ్వనవనిర్మాణంలో పునాది కావాలనుకున్నాను. నేను పరంధామం సుఖధామానికి వెళ్ళడానికి మీరు చూపించిన మార్గంలో వేగంగా పరుగు తీయాలనుకుంటున్నానని వ్రాశాను.

అపుడు బాబా ఇవన్నీ సరే కాని ముందు మీ కుంటుంబానికి నీతోటి విద్యార్థులకు సందేశం ఇవ్వమని సమాధానం వ్రాశారు. బాబా శ్రీమతంతో ఇంటివారికి జ్ఞానం చెప్పడం మొదలు పెట్టాను తల్లిదండ్రులు, సోదరీ సోదరులు అందరూ జ్ఞానంలో నడవడం మొదలుపెట్టారు తోటి ఇంజనీయర్లకు కూడా చెప్పడం మొదలు పెట్టాను వారిలో కొందరు జ్ఞానాన్ని అర్థం చేసుకున్నారు.

నేను మొదటిసారి బాబాను కలుసుకున్నపుడు బాబా టెన్నిస్ ఆడుతున్నారు. నా దగ్గరవున్న కెమెరాతో బాబాఫోటో తీయాలనుకున్నాను కాని బాబా ఆడుతూ, ఆడుతూ ఆగిపోయారు.శివబాబా ఫోటో అయితే రాదు ఈ శరీరం పావనమైనది కాదు, మరి ఫోటో తీసి ఏం ప్రయోజనం అందుకే నేను ఆగిపోయాను. అయినా నీకుఇష్టమైతే ఫోటో తీసుకోమన్నారు. ఈవిధంగా బాబా విషయాన్ని కట్‌చేసేవారుకాదు. కాని దేహభ్రాంతిలో తీసుకొచ్చే ఏ విషయమైనా బాబాకు అతీతంగా తీసుకెళ్ళే లక్ష్యం ఉండేది.

1961లో ఇంజనీరింగ్ పూర్తి చేసుకుని పరివార సహితంగా బాబాను కలవడానికి మధువన్ వెళ్ళాం. ప్రియమైన బాప్‌దాదా నన్ను ఢిల్లీ జగదీశ్‌బాయ్ దగ్గరికి సాహిత్యవిభాగంలో సేవచేయడానికి పంపించారు. త్రికాలదర్శియైన బాబా ఆదిమధ్యఅంత్య జ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకొని నాకు ఈ పనిలో ట్రైనింగ్ ఇచ్చారు. కొంతకాలం తరువాత ముంబయిలో విశ్వనవనిర్మాణ ఆధ్యాత్మిక ప్రదర్శని తయారు చేయడం మొదలైంది. మేము 6'/4' చిత్రం తయారుచేసి బాబాకు పంపించాము అప్పడు బాబా ప్రదర్శని చిత్రాలసేవచేయమనిస్వయంగా ఉత్తరంవ్రాశారు. మెట్లచిత్రం విషయంలో ఎన్నో డైరెక్షన్స్ సమ

యానుసారంగా బాబా ఇచ్చేవారు. దానితో చిత్రాలు రోజురోజుకూ రిఫైన్‌గా తయారయ్యాయి. ఈ విధంగా ఢిల్లీకృష్ణానగర్‌లో చిత్ర శాల ఏర్పాటైంది. చాలామంది కళాకారులతో యజ్ఞంలో జ్ఞాన పరమైన చిత్రాలు తయారవ్వడం మొదలైంది.

వేము అయిల్ పెయింట్ చిత్రాలు తయారుచేసి మధుబన్ బాబా దగ్గరికి మొదటిసారి వచ్చి నప్పుడుతీసుకొని వెళ్ళాము. ఆ చిత్రాలను హిస్ట్రీహాల్లో పెట్టారు, వాటినిచూడ్డానికి బాబా వచ్చారు. బాబా ప్రతి చిత్రాన్ని చాలాశ్రద్ధగా చూడసాగారు. నేను అన్ని విష యాలు వివరించాను. అన్ని చిత్రా లను చూసిన తరువాత బాబా నన్ను తన గదిలోకి పిలిచారు బాబా గద్దిపై కూర్చున్నారు నేను క్రింద కూర్చోబోతుంటే బాబా గద్దిపై కూర్చోమని చెప్పగా నేను కూర్చు న్నాను. బాబా మధురమైన పిల్లలూ! బాబా గద్ది పిల్లలదేనని మహావాక్యాలు ఉచ్చరించారు. ఆ ప్రేమ, అధికారంతో కూడిన మాటలువిని మనసు పులకరించి పోయింది కళ్ళనుండి అశ్రుధారలు ప్రవహించాయి.

మాటికి ఫలానా మ్యూజియం బాగా తయారుచేయాలి, బాబా వచ్చిచూస్తారని చెప్పేవారు. ఏ క్రొత్త చిత్రం తయారైనా బాబా పిల్లల్ని తనకు చూపించమనేవారు శివబాబా కిరణాలచిత్రం తయారై నప్పుడు మధురలో జరిగిన ప్రదర్శనిలో ఆ చిత్రం పెట్టారు. బాబా దగ్గరికి ఈ సమాచారం వచ్చింది. బాబా మురళీలో ముందు చాలా మహిమచేశారు. పిల్లలు విచారసాగర మధనం బాగానే చేశారు కాని పిల్లలది బేబిబుద్ధి బాబాను చూపించ లేదన్నారు.

బాబా ఏ కార్యమైనా యాక్యు రేట్‌గా చేయించేవారు. మొదటి సారిగా పరమాత్మ పరిచయం పుస్తకంపైన సర్వాత్మలకు తండ్రి అనే టైటిల్ ఒక వైపు, రెండోవైపు సత్యయుగీ దైవీ స్వరాజ్యం మీ జన్మసిద్ధాధికారం అని కలర్‌లో ముద్రించబడితే బాబాకు నచ్చింది కాని స్లోగన్‌లో ఈశ్వరీయ అనే మాట మిస్ అయ్యింది, ఈశ్వరుడి పిల్లలు కాకుండా జన్మసిద్దాదికారం ఎలాలభిస్తుందని ప్రతివిషయంలో శ్రద్ధవహించేలా చేసేవారు.

సేవల్లో సదా బిజీగా ఉన్నప్పటికీ బాబా ఎల్లప్పుడూ భవిష్యస్వరూపం యొక్కనషాలో ఉండేవారు. నేను రేపు ఏమవుతానని ప్రతిక్షణం బాబా దృష్టిలో ప్రత్యక్షంగా వుండేది ఒకసారి గీతాభగవానుడు ఎవరు శివుడా? శ్రీకృష్ణుడా? ఈ చిత్రంలో శ్రీకృష్ణుడి చిన్నప్పటి పాలన, చదువుకున్న చిత్రాలు కూడా వున్నాయి. ఈ చిత్రం తీసుకొని బాబాదగ్గరకు వెళ్ళాను బాబా ఆ చిత్రాన్ని హిస్టరీహాల్ ద్వారం దగ్గర పెట్టారు. బాబా మురళీచెప్పి వెళ్ళేటప్పుడు దాన్నిచూసి భవిష్య స్వరూపం యొక్క నషాతో నేను రేపు చిన్నికృష్ణుడిని అవుతాను ఇలా చదువుకుంటాను, ఆడు కుంటాను అని అనేవారు. ఆ నారాయణీ నషాలో బాబా హావ భావాలుచూసి మేముకూడా దేహభ్రాంతిని మరచిపోయి బాబాతోపాటు క్రొత్త ప్రపంచ దృశ్యాల్లో మునిగిపోయేవారిమి.

చిత్రాలు పెద్దపెద్దగా తయారు చేయాలి ఇవే అజ్ఞానులకు అద్దం లాంటివి అని చెప్పేవారు. బాబా ప్రతివిషయంలో తనను తాను గుప్తంగా ఉంచుకొని శివబాబా మహిమను ప్రత్యక్షం చేయాలను కొనే వారు. తన ఈ పురుషార్థంలో ఒక్క సెకన్ కూడ శివబాబాను వదిలివుండేవారు కాదు. ఒకసారి హిస్ట్రీహాల్లో త్రిమూర్తి చిత్రాన్ని ఫిట్‌చేస్తున్నాము, అందులో బ్రహ్మ చిత్రాన్ని చూసి నా చిత్రం ఇంత పెద్దగా ఎందుకు చేశారని అడి గారు? బాబా విష్ణు ఫుల్ సైజ్ చేస్తే బ్రహ్మచిత్రంకూడాఅంతే చేయా లని చెప్పాం. బాబా ఎప్పుడూ తన మహిమను వినడానికి ఇష్టపడే వారుకాదు. ఒక్క శివబాబా మహిమే జరగాలనేవారు.

అడుగడుగులో శివబాబాను గుర్తు చేయించేవారు. ప్రేమ సాగరుడైనా కాని ఒక్క సెకన్‌లో అతీతమవ్వడంలోకూడా నైపుణ్యం గల ఆ తండ్రి సాన్నిధ్యంలో మా జీవితం ధన్యమైంది. ■

# రాజ్యపాలన - ప్రజాప్రభుత్వం

• బి. కె. ఊర్మిళ, మౌంట్‌ఆబూ.

ద్వాపరయుగం ప్రారంభం నుండే ధర్మాధికారం,రాజ్యాధికారాలు వేర్వేరు చేతులలోకి వెళ్ళిపోయాయి. శ్రేష్ఠగుణాల ధారణ లేకుండా ఏ ఒక్కరూ అందరికీ ప్రియమైన రాజులుగా కాలేరు. కర్మేంద్రియాలు, ప్రకృతిపై ఆధిపత్యం పొందకుండా ఏ ఒక్కరూ శ్రేష్ఠమైన ధర్మాత్ములుగా కాలేరు. కాని ద్వాపరయుగం ప్రారంభంతో పాటే ఈ రెండు శక్తులు తమ తమ కొలమానాన్ని పరిత్యజించాయి.

పర్వత శిఖరంపై నిలబడిన ఇద్దరువ్యక్తులు ఒకటిగా అనిపించినా క్రిందికివస్తుంటే వారి మధ్యదూరం పెరిగిపోతుంది. అలానే తమ ఉన్నతమైన శ్రేష్ఠత్వమనే శిఖరంనుండి ఈ రెండు శక్తులు దిగజారిపోయేకళల వలన నెమ్మదిగా క్రిందికిరాగా ద్వాపరయుగం వచ్చినంతనే వీరిలోదూరాలుపెరిగిపోయాయి. దీనితోపాటే ఒక రాజ్యంయొక్క స్థానంలో అనేకరాజ్యాలు ఒక ధర్మానికి బదులు అనేక ధర్మాలు ఉద్భవించాయి.

రాజ్యశక్తిలో ద్వైతవాదం లేక బహువాదం ఎలావచ్చింది దీని కారణాల లోతులలోకి వెళ్ళితే దైవీ రాజ్యపాలన సమయంలో ఆధ్యాత్మిక శక్తితో, మానసిక ఆహ్వానంతో కేవలం ఒకఅబ్బాయి, ఒక అమ్మాయి మాత్రమే సంతాన రూపంలో ఆగమనంజరిగేది. కాని ద్వాపరయుగం ప్రారంభంనుండే మానవతా గుణాలు గల భక్తులైన రాజులలో ఈ శక్తి లేకుండా పోయింది.

ఫలితంగా ఒకొక్క రాజుకు చాలా మంది పిల్లలు భోగవాసన ద్వారా జన్మించేవారు ఏకపత్నీవ్రత భంగంతో పాటు బహుభార్యాత్వం వలనకూడా ఒకరికన్నా ఎక్కువ మందివారసులుతయారయ్యారు. ముఖ్యమైన రాణికి జన్మించిన ప్రధమ పుత్రునికే రాజ్యానికి వారసునిగా అంగీకరించాలనే నియమం ఉండేది. కాని రాచరిక రక్తంవున్న మిగిలిన పుత్రులు కేవలం ప్రజలవలె సంతృప్తిగా ఉండలేరు. అందువలన ఇతర రాజకుమారులకు కొద్ది మంది ప్రజలు, ధనం మరియు దాసదాసీలు మొదలైన వాటినిచ్చి ఈ రాజ్యం నుండి చాలా వైళ్ళదూరం పంపించేవారు.

అచటవారు తమ స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పరచుకోవచ్చనే నియమం ఏర్పరచారు. ఈ విధంగా కొత్తచోటుకు వెళ్ళేవారు కొత్తపేరు, కొత్తనాణాలు, స్థానానికి పేరుకొత్తగాపెట్టుకున్నారు. స్థాన విశేషత భౌగోళిక స్థితివలన వారి సంతతిలో శారీరిక మార్పులు కూడా జరిగాయి. ఈవిధంగా సత్యయుగం నుండి వస్తున్న అఖండ రాజ్యపాలన నుంచి కొత్త కొత్తపేర్లు గల అనేకరాజ్యాలు ఏర్పడసాగాయి. ఆ సమయంలో సంచార సాధనాలు అంతగా లేనందున పైత్యక సంబంధాల గుర్తింపు కొన్నితరాల తర్వాత ఒకొక్కచోట మరచిపోయారు. పరస్పరం వైవాహిక సంబంధాలు కూడా ఏర్పడసాగాయి రాజ్యకాంక్షతో ఒకే వంశంలోని రాజులు ఒకరిపై ఒకరు ఆక్రమణ కూడా చేశారు,చాలాసార్లు సభికులు లేక ప్రజలలోనిఏవ్యక్తికైనా సంతోషించి కొన్ని గ్రామాలు లేక ఒక విభాగాన్ని జాగీరు రూపంలో బహుమతి ఇవ్వబడింది.

కొన్నితరాల తర్వాత వారి వంశస్తులు వాటికి స్వతంత్ర రాజులయ్యారు. ఈవిధంగా చక్రవర్తి రాజ్యంతోపాటు చిన్నచిన్న రాజ వంశాలు రెండిటిసంఖ్య వృద్ధి కాసాగింది దైవీ రాజ్యపాలనతో పోల్చినచో ఇపుడు మంత్రులు రాజ్యసభకు అలంకార ప్రాయులయ్యారు.రాజులాగానే ఆకాలం

లోని మంత్రులు కూడా భక్తి పరమైన బుద్ధితో ప్రజలకు మేలు చేసేవారు.

అనేక రాజ్యాలతో పాటు అనేక ధర్మాలు కూడా వృద్ధి అయ్యాయి. ఒక దృఢమైన సౌకర్యాలతో కూడిన పద్ధతితో తయారైన ఇంట్లో పగుళ్ళు రావడం ప్రారంభిస్తే ఎన్నో రకాలస్తంభాలు, ఆధారాలు ఎన్నోచోట్ల ఏర్పాటు చేయ బడతాయి. అదేవిధంగా దైవీరాజ్యపాలనతో పాటు ఆచరణవంతమైన ఆది సనాతన దేవీదేవతా ధర్మం ద్వాపరయుగంలో హాస్యాస్పదం అయింది. కాగా దేవాలయాలు పురోహితులు విగ్రహాలు, శాస్త్రాలు, పూజలు, హారతి విధివిధానాలు యజ్ఞాలు, దానాలు, కర్మకాండలు మరియు బలి మొదలైన రూపా లలో ఇది కనిపించసాగింది.

పండితులఆధిపత్యంలో ఉన్న కర్మకాండలు, హింస, వర్ణభేదాలతో నిండిన ధర్మంయొక్క రూపం వలన ప్రజలు విసిగిపోసాగారు. అదే సమయంలో ఇస్లామీ, బౌద్ధి మరియు క్రిస్టియన్ ఈ మూడు పెద్ద ధర్మాల రాక క్రీస్తుపూర్వం కేవలం 2500 సంవత్సరాల కాలంలో జరిగింది, ఈ మూడు ధర్మాలు విశ్వం వివిధబాగాలలో శాంతి, మోక్షం పాపనాశనం ఈశ్వరుని కలయిక పేరుతో వేర్వేరు సిద్ధాంతాలు తీసుకొని వచ్చారు. ఈ ముగ్గరు ధర్మ స్థాపకులు క్రమంగా ఇబ్రహీం బుద్ధుడు మరియు క్రీస్తు శరీరాలలో పరంధామం నుండి వచ్చిన పవిత్రఆత్మలద్వారా ధర్మ స్థాపనా కార్యం జరిగింది.

ఈ విధంగా ఒక శరీరంలో రెండు ఆత్మల పాత్ర ద్వారా స్థాపించ బడిన ధర్మం ప్రారంభంలో అతి ఉజ్వలంగా ఉండేది కాని ధర్మపిత దేహం వదిలిన తర్వాత ఈ ధర్మాలు రెండు లేక ఎక్కువ భాగాలుగా విడిపోవుటతో వీటి కళలు దిగజారి ఆచారాలు, సంప్రదాయాల సంఖ్యపెరిగింది. ఆ సమయంలో రాజ్యపాలన కూడా ధర్మాలను సంరక్షించి వారి ప్రచారానికి సహాయపడేలావుండేది. ధర్మాలలో భిన్నత్వం రావడంతో బాటు రాజపురోహితులు లేక రాజగురువులు కూడా అపుడు సభలకుఅవసరమయ్యారు కాని రాజగురువులు సభలో ఎల్లప్పుడు ఉండక తమ తపోవనం లేక గురుకులంలోనే ఉంటూ రాజుగారి ధార్మిక అవసరాలను సమయానుసారం పూర్తిచేసేవారు.

ఎక్కువగా రాజే వారిని వారి ఆశ్రమంలో కలిసేందుకువెళ్లేవారు. రాజభవనానికి వారిరాకలేనట్లే ఉండేది. రాజుపైన ధర్మమనే పూర్తి అంకుశం ఉండేది. అందువలన ఆ సమయంలోని ధర్మప్రతినిధుల ద్వారా జీవితాన్ని మర్యాదా పూర్వకంగా నిగ్రహంతో ఉంచుకునేందుకు ఏర్పరచిన నియమాలను పాటించేవారు. నాటి రాజకుమారలు 25 సంవత్సరాల వరకూ అఖండ బ్రహ్మచర్య సాధన చేస్తూ ఋషి కులాలలోనే విద్యను అభ్యసించేవారు.

రాజుగారి ఖజానాలో జమయ్యే



*మనసు తన ప్రభావాన్ని ఆహారంపైన చూపుతుందని పరమాత్మ మనకు పాఠాన్ని నేర్పించారు. కాబట్టి భోజనం విషయంలో వంట వండేవారి మానసిక స్థితి ఏమిటో మనం చూడాలి. ఈ రోజుల్లో వంటపాత్రలు, వారు ధరించిన బట్టలు శుభ్రంగా వున్నాయా అని చూస్తారు, ఇది అవసరమే, దీంతోపాటు వంటచేసేవారి మానసిక పరిశుభ్రత కూడా చాలా అవసరం. తామసిక బుద్ధితో వంటచేసినా, పరిశుభ్రత పాటించకపోయినా, దృష్టి ధార్మికంగాలేకున్నా, అటువంటి ఆహారాన్ని తీసుకున్నపుడు అలాంటి సంస్కారాలే వచ్చే అవకాశం వుంది. దృష్టి బాగుంటే, భావం కూడా నిష్కల్మషంగా వుంటుంది.*

– రాజయోగిని చక్రధారి బెహన్‌జీ.

ధనంయొక్క సాత్వికతపై శ్రద్ధ పెట్టబడేది. రాజు లేక రాజ పరివారంలోని ఏ సభ్యునిద్వారా ఏ విధమైన అపరాధం జరిగినా ధర్మ గురువు సలహాపై ఏ భేదభావం లేకుండా వారికి తగినదండన విధించేవారు. యుద్ధానికి కూడా నియమాలుండేవి. రాజుల మధ్య జరిగే యుద్ధాలలో రెండు పక్షాల ప్రజలకు హానికలిగించేవారు కాదు. యుద్ధక్షేత్రంలోని దగ్గర నేలలో రైతులు నిశ్చింతగా భూమిని దున్నుకోగలిగేవారు.

ప్రతి స్త్రీ మాతృరూపంలో నమస్కరించదగిన విధంగా ఉండేది. నిర్మానుష్యమైన అడవికి ఒంటరిగా వెళ్ళినప్పటికీ ఆమెపై ఏవిధమైన అఘాయిత్యం జరిగేది కాదు. ప్రజల సుఖదుఃఖాల పూర్తి వివరాలు రాజు మారువేషంలో వెళ్ళి తెలుసుకునేవాడు, లేక తన గూఢచారులద్వారా సేకరించేవారు.దానాలు,ధార్మిక, సార్వజనిక స్థలాల నిర్మాణం, ధార్మిక సాంస్కృతిక ఉత్సవాలఏర్పాట్లు తీర్థయాత్రలు, కుల పరంపరలు మరియు పూర్వులపట్ల వచనపాలన, ఋషులు,సాధు,సన్యాసులను గౌరవించి సంరక్షించుట, శాంతి వ్యవస్థమొదలైనవి ఆ సమయంలోని రాజుల ముఖ్య కర్తవ్యాలుగా ఉండేవి.

ద్వాపరయుగాంతం వస్తూనే 7-8శతాబ్దంవరకు పెద్ద సామ్రాజ్యాలు విడిపోయి కుదించుకుపోయాయి. చక్రవర్తి రాజ్యంతో పాటు ఏకఛత్ర రాజ్యం యొక్క గౌరవాన్ని పోగొట్టుకున్నాం. దీని తరువాత విదేశీ ఆక్రమణల పర్వం ప్రారంభమై 711సం॥లో మహమ్మద్‌బిన్‌కాసిమ్, 1026సం॥లో గజనీ మహమ్మద్,1191సం॥లో మహమ్మద్‌గోరీ,1221సం॥లో మంగోలియన్లు, 1398సం॥లో తైమూర్,1526సం॥లో బాబర్ ఆక్రమణ చేశారు. 1600సం॥లో ఇంగ్లీషువారు భారతదేశానికి వచ్చారు. దేశరాజకీయ స్థితి ఊగిసలాడగా జ్యోతిష్యుల భవిష్యవాణి, సాముద్రికశాస్త్రం మరియు మూఢనమ్మకాలు పెరగసాగాయి.

స్థాపనాకాలంలో ప్రతిధర్మం సతోప్రధాన స్థితిలో ఉంటుంది. కాని సృష్టినాటకం తన నిర్ధారిత సమయంలో మూడువంతులు దాటాక తమోప్రధాన స్థితికి చేరుకుంటుంది. భారతదేశంలో ముస్లిం, క్రిస్టియన్ ప్రభుత్వాల సమయంలో ఈ రెండు ధర్మాలు తమ తమోప్రధాన స్థితిలోనే ఉండేవి. అందువలన చరిత్రలో భారతదేశానికి ముస్లింలు వచ్చినపుడు తమ జీవశక్తిని కోల్పోయినట్లు తెలుస్తోంది. కర్తవ్య నిర్వాహక సాధనాలు సమాప్తమై ఆ ధర్మం వద్ద కేవలం మతం మిగిలిపోరాజ్యపాలనా ప్రలోభంతో ముందడుగు వేశారు. దేవతా వంశజుల సంతానమైన పూర్వీకుల భూమి యొక్క ఆకర్షణ మరియు ధన లోభం ముస్లిములను క్రిస్టియన్లను భారతీయరాజ్య సింహాసనంపై కూర్చునే అవకాశం ఇచ్చింది. కాని వారు ప్రజల మనసును జయించలేకపోయారు అందు 18వశతాబ్దంలో ముసల్మానుల పతనం, 19వశతాబ్దంలో క్రిస్టియన్‌ధర్మం అస్తమయంతో వారందరూ స్వతంత్రం కోరుకుని సామ్రాజ్యవాదంయొక్క చెర నుండి విముక్తులై ప్రజాపాలన యొక్క స్వచ్ఛమైన గాలిలో శ్వాస తీసుకోడం ఆరంభించారు.

భౌతికతతో నిండి పుణ్య సంపాదనతో ఖాళీఅయిన జన సమూహంలో రాజ్యపాలన రాణించలేదు. రాజు అయ్యేందుకు అవసరమైన మూలగుణాలు, శక్తులు కూడా నేడు ఏ వ్యక్తికి, వ్యక్తిసమూహంలోను లేనేలేవు. అందువలన ప్రజా



విజయవేళకన్నా విపత్తులోనే మనిషి
**గొప్పతనం** బయటపడుతుంది.

- బి.కె. మృత్యుంజయ్ భాయ్‌జీ.

పాలనా ప్రణాళిక వర్తమాన సమయంలో సర్వోత్తమమై అనుకూలమైనది ఇంత జరిగినప్పటికీ ఈ ప్రణాళికలో పరహితము, శాశ్వతంగాలేదు.ఆత్మశక్తి లోపించినందున కర్మేంద్రియాలే శరీర సంచాలనలో ముఖ్యమైనవి అవుతాయి.

అలానే జనులద్వారా జనతా కోసం పరిపాలన, రాజ్యపాలన యొక్క స్వచ్ఛమైన రూపం ఎలాంటిదంటే ఆత్మశక్తివంతమై కర్మేంద్రియాలన్నిటిపైన నియంత్రణ యుక్తియుక్తంగా ప్రయోగించాలి. సృష్టి ప్రారంభకాలంలో పాలన రూపంలో స్వచ్ఛమైన రాజ్యపాలనే అమలు చేయబడింది. చరిత్ర పునరావృతమవుతుందనే నానుడి ననుసరించి భవిష్యత్తులో మరల భారతదేశం ఒక శక్తివంతమైన దైవీరాజ్యపాలనగా పైకి రాబోతుంది.

ఇందులో విశ్వమహారాణి శ్రీలక్ష్మి విశ్వమహారాజు శ్రీ నారాయణుల దైవీరాజ్యం వస్తుంది. కాని ఆరాజ్యం యొక్క అంతులేని సుఖాలను అనుభవం చేసుకునేందుకు ఈశ్వరీయజ్ఞానం ద్వారాకర్మేంద్రియాలపైనియంత్రణ సంకల్పాలలో కళ్యాణ భావన, ప్రకృతియెడలసద్భావన, తోటివారితో సోదరభావం, ఎల్లప్పుడూ దాతృత్వభావనలు ఇపుడే ధారణ చేయాలి. రాజుననుసరించి ప్రజలుంటారన్న లోకోక్తిప్రకారం అచట రాజు ప్రజలు అందరూ గుణ సంపన్నులై ఉంటారు. దైవీరాజు, దైవీ ప్రజలు, సతోప్రధాన ప్రకృతి మరియు పరస్పరం అంతులేని ప్రేమ భావనలతో నిండిన రేపటి భారతదేశమే స్వర్గమనబడుతుంది. దీనికి స్వయంగా నేడు భగవంతుడే ఏర్పాట్లు చేయిస్తున్నారు.■



## ఆదిరత్నాలు మన దాదీలు

**అసలు సిసలైన ఆదిరత్నాలు మన దాదీలు**
**వతనానికి సొగసైన అందాలు**
**మధుబన్ విద్యా ఉద్యానవనానికి యజమానులు**
**సుగుణాలతో విరబూసే సింధూర పుష్పాలు**
**దివికేమో దివ్యతారలు - భువికేమో దయామయులు**
**ప్రపంచమంతా హర్షించదగ్గ ఆదర్శవంతులు పవిత్రహంసలు**
**మచ్చుకైనా లేవు వారిలో ఎటువంటి అవగుణాలు**
**కోరిక అంటే తెలియని - మనోకామనలుతీర్చే కామధేను స్వరూపాలు**
**ప్రేమ ఆత్మీయత సర్వులపై చూపించిన విశాల హృదయులు**
**ధర్మ స్థాపనకై ఈ భువిపై ప్రభవించిన మహాపునీతులు**
**రేపటి రాజ్యానికి కాబోయే విశ్వమహారాణులు**
**వినయ విధేయతలలో సాక్షాత్తు వివేకవంతులు**
**కర్మల యందు కుశలత కలిగిన కనకమహాలక్ష్మీ స్వరూపాలు**
**మాయకు ముచ్చెమటలు పట్టించిన మహారథీలు మన దాదీలు**
**నిస్వార్థ స్నేహంతో కూడిన శివశక్తి స్వరూపాలు**
**ఈశ్వరీయ సేవలో కష్టంఅంటే ఏమిటో తెలియని ఇష్టదేవతలు**
**వాగ్ధాటిలో మధురమైన ఇక్షురసాలు**
**ఎందరి హృదయాలనో గెలుచుకున్న త్రికాలదర్శులు**
**అన్నింటికి మించి ఆ పరమేశ్వరునికి విశ్వాసపాత్రులు**

**- బి.కె. శ్రీను, రావికమతం, విశాఖ.**

అంతరంగం శీర్షిక

# క్షేమం

● బి. కె. సీత, మోండామార్కెట్, సికింద్రాబాద్.

క్షేమం అనగా కుశలము. అన్నివిధాలా సుఖ సంతోషాలతో ఉండుట. మనసా, వాచా, కర్మణా నడవడిక మరి వ్యవహారంలో కూడా సత్సంబంధాలు నిలుపుకొనుటయే క్షేమం. అందరి పట్ల శుభభావనతో క్షేమంగా వున్నపుడే ఇతరులను కూడా సుఖంగా వుంచగలము. దాని వలన వాతావరణం కూడ ఆరోగ్యకరంగా ఉంటుంది.

మన భారతీయ సంప్రదాయంలో ఎవరినైనా పలకరించేటప్పడు క్షేమమా! కుశలమా! అని అంటాము. అంటే అలావుండాలనే సద్భావన కలిగి వుంటాము. ఈ సృష్టిలో ప్రతిదానికి ఒక మూల సిద్ధాంతం, ఒక విధివిధానం తప్పనిసరిగా వుంటుంది. దానిని అనుసరించినపుడే దానిఫలితం లభిస్తుంది. భగవంతుడు ఒక్కడే అనే మూల సిద్ధాంతమే ప్రాప్తికి ఆధారం.

మన వైజ్ఞానిక, ఆర్థికవేత్తలు ఏ ఆవిష్కరణలు చేయాలన్నా తప్పనిసరిగా ఒక మూలసిద్ధాంతం ఆధారంగానే కనిపెడతారు. ఉదాహరణకు భూమికి గురుత్వాకర్షణ శక్తి వున్నదనే మూలసిద్ధాంతం ద్వారానే 'న్యూటన్‌లా' ఏర్పడినది అదేవిధంగా మన ప్రభుత్వానికి రాజ్యాంగానికి ఒక నియమం వున్నది దీనినిబట్టి క్షేమంగా ఉండడానికికూడ మూలం స్వస్థితియే, అంటే ఆత్మిక స్థితిని ఆత్మలో వుండే మనసు, బుద్ధి మరియు సంస్కారాలు ఎంత శుద్ధము, స్వచ్ఛము దివ్యమై పవిత్రంగా ఉంటాయో అంత క్షేమంగా వుంటాము.

దానికోసం సదా పరమ పవిత్రుడు, సత్యం, పతిత పావనుడు, జ్ఞానసాగరుడు సర్వశక్తివంతుడైన ఆ పరమపిత శివపరమాత్మను స్మృతి చేస్తూఆయన సాంగత్యంలో వుండే ఆ ప్రభావం మనమీద పడు తుంది కదా. ఆ తండ్రి మహావాక్యాలను నిరంతరం బుద్ధిలో మననచింతన చేస్తూ కార్య వ్యవహారాలలో ఉపయోగించి దైవీగుణాలను ధారణ చేస్తూ మనను మనం క్షేమంగా వుంచుకోవాలి.

లౌకికతండ్రి తనపిల్లల క్షేమం కోసం నిరంతరం శ్రమపడుతూ వారి శ్రేయస్సును కాంక్షిస్తున్నట్లే సర్వాత్మల తండ్రియైన పరమాత్మ మనందరి క్షేమంకోసం ఈ సత్య గీతాజ్ఞానమును వినిపిస్తూ నిరంతరం మనను తన కంటి పాపల్లాగా చూసుకుంటున్నారు. ఈ పతితసృష్టి, ఈ తమోప్రధానమైన తత్వాలను మనందరి సుఖం కోసం పావనంచేసే కర్తవ్యంలో వున్న ఆ విశ్వకళ్యాణకారికి మనందరము సహయోగిగా

## రంగులహరివిల్లు

రంగులెన్నో చూశాను రంగు రంగుల కలలుగన్నాను
రంగుల లోకంలో విహరించాను హంగులుచూసి మురిసిపోయాను
వర్ణాలన్నీ వంటిపై ఒంపుకున్నాను కలియబెట్టి మేనంతా పులుముకున్నాను
ఒక్కో రంగూ వెలిసిపోతుంటే వెల వెలబోయాను వన్నె తరిగి పాలిపోయాను
ఉన్నట్టుండి ఏదో నదిమీద పడితే ఉలిక్కిపడిపైకి చూశాను
అప్పటికే నేను నిలువెల్లా తడిసిపోయాను అణువణువునా మెరిసిపోయాను
హే ప్రభూ.. మీరద్దిన ఈ రంగును అందరికి అంటిస్తాను
ఎంత వదిలించుకున్నా వదలనంతగా రాసేస్తాను
ఇకపై ఊసరవెల్లిని కాను హరివిల్లులా మీ మనోగగనంలో విరుస్తాను
జ్ఞాన విరిజల్లై లోకమంతా కురుస్తాను కలుషాలను కడుగుతూ కమలమైతరిస్తాను
కలమై హలమై బలమై చెలరేగుతాను
చెక్కుచెదరక స్థిరమై చరిత్రకు గుర్తుండిపోతాను

- బి.కె. శ్యామ్‌మనోహర్, విజయవాడ.

వుండడమే మన కర్తవ్యం, మనసును పవిత్రంగా చేసుకోవడమే సహ యోగం.

ఈ వజ్రతుల్యం, అమూల్యమైన ఈ పురుషోత్తమకళ్యాణకారి సంగమయుగంలో ప్రతిక్షణం అమూల్యంగా భావిస్తూ, ఈ క్షణాలుగడిచిపోతే మళ్ళీతిరిగిరావు అనేధ్యాసతోవుండాలి. వ్యర్థచింతనలతో గడపకుండా, ఎవరి అవగుణాలను వర్ణించక, ఈర్ష్య ద్వేషం అసూయలవంటి వైరస్‌లను లోపలచేరనీయక, వికర్మలు జరగకుండా కర్మేంద్రియాలను శీతలంగా వుంచుకోవాలి. నిరంతరం మన్మనాభవస్థితి అనే ఒకే రసానుభూతిలో వుంటూ ఆ తండ్రి ప్రేమలో లీనమై ఆ పరమప్రియుని ద్వారా అతీంద్రియ సుఖాన్ని పొందుతూ మనం క్షేమంగా ఉందాము.

ఈ సంగమయుగంలో ఏమి చేశామో అదే కల్పమంతా పొందుతాముకాబట్టి కల్పమంతాక్షేమంగా వుండాలంటే, ఈ అమూల్య క్షణాలను అమూల్యంగా గడపాలి. మనసు సదా ఉల్లాసంగా వుంచుకుంటూ శరీర ఆరోగ్యం పట్ల కూడా తగురీతిలో జాగ్రత్త వహిస్తూ ఎలాంటి కర్మభోగాలు పరిస్థితులు వచ్చినా మనసును స్థిరంగావుంచుకుందాము. వేయి వేలభుజాలున్న తండ్రి అనంతశక్తి వంతుడు నాకు తోడునీడగా వున్నారు. సదా తండ్రి నన్నే చూస్తున్నారనేస్మృతితో ఎలాంటిసంస్కారం కలిగినవ్యక్తులు తారసపడినా వారిపట్ల శుభ సంబంధంతో ఏమరుపాటులేకుండా వుందాం. తండ్రితోపాటు పంచతత్వాల శుద్ధీకరణ కర్తవ్యంలో కూడా మనం సహయోగిగా వుందాము.

మన సైనికులు తమ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా దేశ క్షేమంకోసం నిరంతరం, అహర్నిశలు ఎంతోజాగరూకతతోవుంటూ అన్నింటిని త్యాగంచేసి దేశాన్ని కాపాడడమే ధ్యేయంగా పెట్టుకొని తమ జీవితాలను అంకితం చేసినట్లే, ఆత్మిక సైనికులమైన మనం కూడా విశ్వక్షేమం కోసం త్యాగం,తపస్సుపట్టుదల మరియు కృషితో నిరంతరం జాగరూకులమై మన లక్ష్యాన్ని పూర్తిచేద్దాము.■



## భాగ్యరేఖ

**ఎటుపోతుంది నీ ఆలోచనావిధానం**
**చేయకు స్నేహం వీటితో కామ క్రోధ లోభ మోహ అహంకారం**
**బలహీనతలు నిందలు గాయపరుస్తాయి మనసును పలుమార్లు**
**ఆకర్షణలే మాయ మనకు వేసేగాలం**
**వాటికి వశమైతే పడుతుంది బుద్ధికి తాళం**
**వస్తుంటుంది సూక్ష్మ బుద్ధికి పరీక్ష**
**దైహికదృష్టితో పడుతుంది శిక్ష**
**పట్టకూడదు మన సంస్కారానికి పరచింతన అనే ధూళి**
**దగ్ధమవ్వాలి మలినాలన్ని యోగాగ్నిలో కాలి**
**చంచలమనసు జన్మజన్మల భాగ్యాన్ని కదిలిస్తుంది**
**నిలకడగా ఉంటే ప్రతి విషయంలో స్పష్టత కనిపిస్తుంది**
**జ్ఞానవంతులైనా తగ్గదు ఆలోచనల వేగం యోగం లేనపుడు**
**పవిత్రమగును ఆత్మ సర్వసంబంధాలు పరమాత్మతో జోడించినపుడు**
**గురిపెట్టాలి సంపూర్ణ పవిత్రత వైపు**
**మనపై ఉండాలి సదా పరమాత్ముని చూపు**
**వ్రాయాలి పరమపితకు మనతో జరిగే పాపపుణ్యాల లేఖ**
**గీస్తారు పరమాత్మ జన్మ జన్మాంతరాలకై మన మస్తకంపై భాగ్యరేఖ**
**లేదు మనకు గ్యారంటి నిలుస్తుందని మరుక్షణం వరకు శ్వాస**
**క్షణ క్షణం ఒకే పరమాత్మపై ధ్యాస ఉండేలా కావాలి మన ప్రయాస**

**- బి.కె. శివప్రియ, బొబ్బిలి, విజయనగరం.**

# ధర్మయుద్ధం

● బి. కె. రమేశ్, కరీంనగర్.

అహింసయే పరమోన్నత ధర్మమని మానవ విద్యుక్త ధర్మంలో దీన్ని మించినది లేదనే సత్యాన్ని ప్రాచీన ఋషులు ఆనాడే ఉద్బోధించారు. నేడు దీనికి భిన్నంగా ఆధ్యాత్మికవాదులు కూడా మోక్షంకోసం హింసా మార్గమును అవలంబించడం తప్పకాదంటూ మతగురువులు,అనేక ధర్మ సిద్ధాంతాలు దీన్ని సమర్థించవంటూ తమ అజ్ఞానమును కప్పిపుచ్చుకోవడంఎంతవరకు సమంజసం?

కామచర్యతో పాటు మరే ఇతర రూపంలోకూడా ప్రాణికోటికి దుఃఖం కల్గించినా అది హింసయే అవుతుంది. హింసాపూరిత సంకల్పాలుకూడా విశ్వశాంతికిఅవరోధమౌతాయని ఇది లేనపుడే రామరాజ్యం సాధ్యమని ఈశ్వరీయ శ్రీమతం చెబుతుంది.

హింసావాదంతో ఓ మతం వారు అన్యవర్గం వారిని హతమారిస్తే దేవుని కృపకు నోచుకుని ముక్తి పొందుతామనే భ్రమతో విశ్వంలో అశాంతి వాతావరణం సృష్టించడాన్ని ఏ మతం, దేవుడు ఆమోదించడనే సత్యాన్ని అందరూ గుర్తించాలి. సత్యజ్ఞానం లేనందున ఈ విధమైన విశ్వాసాలు ప్రేరేపిస్తున్నాయి.

యుద్ధవిముఖత చూపిన అర్జునుడికి యుద్ధలక్షణాలు వేల్కొలుపుటకు పరమాత్మ హింసావాదంతో శ్రీమద్భగవద్గీత బోధించాడని,తద్వారా అర్జునుడు హింసతో మోక్షం సిద్ధిస్తుందనే భావనతో కౌరవసేనను తునాతునకలుచేసి స్వర్గారోహణ చేశాడనే అపోహ చాలామందిలో వుంది.

ఈ మానవాత్మలన్నీ పరమాత్మ సంతానమైనపుడు పరస్పరం హింసతో హతమార్చుకొండని ఆయన ఎలాఉపదేశిస్తాడు? లౌకికంలో కూడా తల్లిదండ్రులు పిల్లల హితమే కోరుకుంటారు. సుఖశాంతిసాగరుడైన పరంపురుషుడే హింసకు తెరలేపినచో ధరణిపై శాంతి, రామరాజ్యం ఎలా సాధ్యం? పరమాత్మపాత్ర అవసరందేనికోసం?

యుద్ధం విషయానికొస్తే ఇతిహాసంగా పేర్కొన్న మహాభారతంలోని వ్యక్తులు కౌరవ పాండవ జనన వృత్తాంతం చారిత్రక సత్యం కాదు. సంస్కారాలతో మనిషి మనసులో చెలరేగిన మానసిక సంఘర్షణను ధర్మయుద్ధం, మహాసంగ్రామంగా భావించి సృజనాత్మకంగా వాటికి దృశ్యరూపమిచ్చి, మంచిచెడు కర్మల ఫలితమును విశ్లేషిస్తూ మానవాళికి మార్గోపదేశం చేసినదే మహాభారతం !

సమయం ఎప్పుడు ఒకేలా వుండదు.పంచవికారాలతో ఉత్పన్నమైనవే విఘ్నాలు, విపరీత పరిస్థితులు. ఇలాంటి కష్టసమయంలో సంయమనం పాటిస్తూ పరమాత్ముని తోడుచేసుకొని తుఫాను వంటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా జీవననౌకను ప్రశాంతంగా గమ్యం చేర్చి విజయులైనవారే పాండవులు

అధికారం, అహంకారం ఉన్నప్పుడు అజ్ఞానం తోడైతే ‘లేడికి లేచిందే పరుగు’ అనే సామెతలా తమ జీవననౌక ఎటూ పోతుందో తెలియక ఆ సమయాన విజ్ఞుల సలహా సూచనలే గాక పరంపిత చెప్పిన హితోపదేశమును సైతం కాదంటూ పతనం చెందినవారే కౌరవులు.

లోకంలోని జ్ఞానులు అజ్ఞానులను పాండవులు కౌరవులుగా పోల్చి వీరిలోని గుణగణాలు వర్ణించారని కొందరు, మనిషిలోని మానసిక సంఘర్షణ మరియు పంచవికారాలకు దృశ్యరూపమని ఇంకొందరు పై రెండింటిని ఖండిస్తూ పూర్వకాలం నిజంగానే అలాంటి వ్యక్తులున్నారని మిగతా వారు విశ్వసిస్తున్నారు. వీరి

వాదనలెలా వున్నా అందులోని జ్ఞానవిషయం మంచి స్వీకరించి మన జీవితమును శ్రేష్ఠంగా చేసుకున్నపుడే మహాభారతంతో పాటు మనకు సార్థకత లభిస్తుంది.

ఇతిహాసానికి చరిత్ర,కల్పన, కథ వంటిఅర్థాలున్నాయి. పంచమ వేదం(మహాభారతం)లోని జ్ఞాన విషయసారం అందరికోసమని గుర్తించాలి. దీనిని ఉత్తములైన జ్ఞానులు చరిత్రగా మలిస్తే మధ్యములైనభక్తులుకథగా,అధములైన వారు కల్పనగా తమ జీవితాలతో నిరూపిస్తారు.

జ్ఞానులమాటకు విలువ నిచ్చుట, పెద్దలను గౌరవించుట వంటి ధర్మసూక్తులు జ్ఞానీ ఆత్మల ఆధారంగానే లోకోక్తి చెందాయి. పరంధామం నుండి దిగిన దైవీ ఆత్మలుపరంజ్యోతికిపెద్దసంతానం. వీరిపైనే బాబాకు ఆశ లెక్కువ వీరే సంగమయుగంలోజ్ఞానయోగాలు స్వీకరించి పరంపిత పరమాత్మతో ధర్మస్థాపనా కార్యంలో భాగస్వాములవుతారు. ఈ బ్రహ్మావత్సలు తమ సూక్ష్మబుద్ధిద్వారా సృష్టి ఆది మధ్యాంత జ్ఞానమును త్రికాల సహితంగా తెలిసినవారు ధర్మాధర్మాలు చక్కగా విశదీకరించే ధర్మజ్ఞులు. అందుకే పెద్దలను గౌరవించాలి, జ్ఞానుల మాటకు విలువనివ్వాలి అన్నారు.

ద్వాపరయుగంలో ధరణికి దిగిన ఆత్మలు చిన్నసంతానం. వీరినే కౌరవులు అజ్ఞానులు అన్నారు. వీరు పరమాత్మతో ఏకీభవించరు.జ్ఞానులను చులకన చేస్తారు.

స్వర్గం అర్థకల్పం వుంటే ఇపుడు నరకం అర్థకల్పం గడిచింది. తిరిగి మా రాజ్యం(స్వర్గం) తీసుకుంటామని పాండవులు అడగగా కౌరవులు ససేమిరా అంటూనే ఇపుడున్నదే స్వర్గం ఇక్కడే నిజమైన ఆనందం సుఖభోగాలని భావిస్తూ రాజ్యము వదిలేందుకు నిరాకరించారు. కౌరవులకు దేహాభిమానం ఎక్కువై రాజ్యమును బదిలీచేస్తే తమకు సుఖభోగాలు ఉండవని తెలుసు!

## మీరేకదా



ఆత్మ స్వధర్మం శాంతి కదా
శాంతిసాగర శివ నామము మీరు కదా
ఆత్మ బిందువు మీరు బిందువు కదా
శాంతిధామము ఆత్మల స్వంత ఇల్లు కదా
అవినాశి అశరీరి అభోజ్యులు మీరు కదా
నిరాకార నిరహంకారీ మీరు కదా
పతిత పావన పరంధామ నివాసి మీరు కదా
ఏకాంతవాస జ్యోతిర్బిందు స్వరూపం మీరు కదా
జ్ఞానయజ్ఞమును రచించినది మీరేకదా
అవినాశీ ఐదువేల సం॥ డ్రామా సృష్టిచక్రం మీ రచనే కదా
సత్య త్రేతాయుగాల అర్థకల్పం ఆత్మలకు సుఖమే కదా
ఆత్మలకు దుఃఖహర్త సుఖకర్త మీరేకదా
స్మృతియాత్రలో వుండడమే శ్రీమతం అని చెప్పినది మీరే కదా
పవిత్రతకు ప్రాథమిక సూత్రం శ్రీమతమే కదా
పతిత ప్రపంచాన్ని పావనంగా తయారు చేసేది మీరేకదా
ఆత్మలకు తల్లి తండ్రి టీచరు సద్గురువు మీరేకదా
కలియుగాంతం సత్యయుగారంభమే సంగమయుగం కదా
భగవంతుడు భూమిపై అవతరించేది ఈ సంగమయుగమే కదా
84 జన్మలకు కావలసిన సంస్కారాలను పొందేది ఈ యుగమే కదా
శ్రీమతంపాటిస్తేనే సుఖం ఇది అతిశయోక్తికాదు కదా

- బి.కె. క్రిష్టారావు, అరసవల్లి, శ్రీకాకుళం.



కాగితంపై 'ఫుల్‌స్టాప్' పెట్టడం సులభమే, కాని వృధా ఆలోచనలు
కట్టిపెట్టడం నీకు సాధ్యమేనా?

- బి.కె. రాజు భాయ్‌జీ.

కొన్ని సమస్యలకు కాలమే సరైన పరిష్కారమిస్తుంది. కానున్నది కాకమానదు యాదవ కులంలో ముసలం పుట్టి పాత ప్రపంచం వినాశనం కావడంతో పాండవులకు పునః కొత్తగా స్వర్గ సామ్రాజ్యం దొరుకుతుంది.

వ్యక్తి నచ్చిన రీతిలో ఆనందం పొందడానికే జీవితం వుంది. ఈ లోకంలో ఇష్టంగా తోచినన్ని సుఖబోగాలు పొందడం తప్పా అనేవారికి ఓ నగ్నసత్యమును చూపాలనేది జ్ఞానుల ఉద్దేశ్యం. జిహ్వాచాపల్యం, మత్తు, శారీరిక స్పర్శతో(కామం)పొందిన క్షణిక మైన విషతుల్య సుఖసంతోషాలు. ఇవి మాయకు చెందినవి. చివర్లో ఇది జీవునికి(ఆత్మ) అంతులేని విషాదాన్ని మిగులుస్తుంది, ఇవి ఆత్మకు శత్రువులు.

ఉనికి పరంగా మీరు ఒక ఆత్మ అయినపుడు పరమాత్మ స్మృతిలో వుండి ఆత్మికశక్తిని పొందుట ద్వారానే ఆత్మకు నిజమైన శాంతి సుఖం ఆనందం లభిస్తుంది. ఈనాటిదుఃఖపూరిత ప్రపంచంలో విశ్వాత్మలు కోరుతున్నది ఇదే. దీనిని మీకు లభించకుండా అడ్డు పడుతున్న పంచవికారాలను సంహరించ డానికి ఈశ్వరీయ జ్ఞాన యోగాలనే అస్త్ర,శస్త్రాలు ధరించాలి.

ఆత్మలు, ప్రకృతి ఈ రెంటిని సమంగా ఉద్ధరిస్తానని గీతాచార్యుడు చెప్పాడు. సృష్టి నియమానికి లోబడి ప్రకృతి కూడా తనదైన శైలితో శివపరమాత్మను స్మృతి చేస్తూ పూర్తిగా మానవాత్మల (బ్రహ్మావత్సల) యోగదానంపై ఆధారపడకుండా తాను కూడా స్వీయ యోగశక్తిని సమకూర్చుకుంటూ ధర్మస్థాపనా కార్యమును వేగిరం చేయుటకు సిద్ధమైంది.

ఇక్కడ మనకొక అభ్యంతరం కల్పిస్తుంది. యోగి ఎవరిని హింస చేయడు. పరమాత్మను స్మృతించే ప్రకృతి ప్రశాంతంగా వుండాలిగానీ దాని ప్రాకృతిక ఉపద్రవాలను బట్టి హింసావాతావరణమును ప్రేరేపిస్తుందనేసంశయంకలుగుతుంది. స్మృతిశక్తితో ప్రకృతి అంతర్గతంగా శుభ్రపడుతూ శక్తివంతం అవుతుంది.ఇక ప్రాకృతికఆపదలు దాని పరివర్తన క్రియలో ఒక భాగమని గ్రహించాలి. ఈ తమో ప్రకృతియే సతోప్రధాన స్థితినొందుతుంది.■

★ 17వ పేజి తరువాయి....

**హెచ్చరిక**

వారి సమాచార విభాగం ఎల్లప్పడూ చురుకుగా పనిచేస్తుంది.

ఈ అలవాటు ఆధ్యాత్మిక సాధకునికి కూడా వుంటే అతడు ప్రభు చింతన, ఆత్మదర్శనంతో దివ్యగుణాల ధారణచేయగలడా? అంతర్ముఖితకు బదులు బాహ్యముఖుడై చెడుగుణాల చింతన చేస్తుంటాడు. ఏంచేసినా అతడు లోకానికి, పరమాత్మకు, తన మనసుకు ఇష్టమైనవాడు కాలేడు అందువలన అలాంటివారి నుండి చాలా జాగ్రత్తగా ఉండాలి.

చివరకు పురుషార్థమార్గంలో ఈ రెండు పెద్దపర్వతాలను ఎలా దాటాలి? ఒకటేమార్గం దీనికి అంతర్ముఖులై ఆత్మచింతన ప్రభు చింతన చేయడం. మా పనే మనుషుల గుణదోషాలను పరిశీలించడం మరి ఏంచేయను? అంటే చెడు గుణాలను గ్రహించే ప్రవృత్తిని పరివర్తన చేసే మనోబలంలేదని అర్థంచేసుకోవాలి. అంతర్ముఖిత యొక్క ప్రయోగశాలలో కూర్చుని ఆత్మచింతన, ఆత్మ విశ్లేషణ చేసుకొని లోతుగా పరిశీలించినచో ఆత్మలో గౌరవం పొందాలన్న కోరిక వుందని తెలుస్తోంది. దైవీ స్వరూపాలమైన మనం కలికాలం ప్రభావంలోకి వచ్చాం. మనమే మరల మంచి సంస్కారాలు గల దేవతలుగా కావాలి. స్వదర్శన చక్రం స్మృతితో స్వయాన్ని ఉన్నతమైన ఆదర్శాలు, గొప్ప లక్ష్యాలతో ప్రేరేపించుకోవాలి. మనతో మనం ఓ మనసా! ఇపుడు అటు ఇటు పరుగులు తీయడం మానుకో! సమయం చాలాగడిచి పోయింది. ఇపుడు ప్రాపంచిక విషయాలు వదిలి పరమాత్మతో ప్రీతిని పెంచుకో.■



## కథామృతం

# టీ – కప్ప

చాలాకాలం తరువాత నలుగురు స్నేహితులు కలుసుకున్నారు. నలుగురు సమాజంలో ఉన్నత పదవుల్లో వున్నవారే. వారికి మంచి సంపాదన సౌకర్యాలు వున్నాయి. ఆనలుగురు స్నేహితులు తమపాత ఉపాధ్యాయుని కలుసుకోవడానికి వెళ్ళారు. ఆయన పుస్తక జ్ఞానంతో పాటు వ్యవహారిక జ్ఞానంలో పేరున్నవ్యక్తి.

ఆయన ఇంట్లో నలుగురి చర్చ మొదలైంది. అందరూ తమ తమ ఫిర్యాదులు సమస్యల చర్చల్లో మునిగి పోయారు. ఒకరికంటే ఒకరు ఎక్కువ ఒత్తిడితో పని భారంతో నలిగిపోతున్నట్లు భావిస్తున్నారు. చిరునవ్వుతో ఉపాధ్యాయుడు వారి సమస్యల్ని శ్రద్ధగా వింటున్నాడు. ఒక్కసారి కూడా వారి మధ్యలో కల్పించుకోలేదు.

ఆయన నేను మీఅందరికి టీ తీసుకొస్తానని కొద్దిసేపటితర్వాత ఫ్లాస్క్‌లో వేడివేడి టీ తీసుకొచ్చాడు. ఒకట్రేలో రకరకాల కప్పులు పెట్టివున్నాయి. కొన్ని సాధారణమైనవి, కొన్ని చాలాఖరీదైనవి ఎంతో ఆకర్షణ కలిగించే కప్పులున్నాయి. నలుగురు స్నేహితులు తమకు నచ్చినవి ఎంచుకున్నారు.వాటిల్లో టీని ఆస్వాదించసాగారు. అప్పుడు ఆ ఉపాధ్యాయుడు మాట్లాడుతూ మీరు ఒక్కవిషయంపై శ్రద్ధవహించారా? అనిఅడిగారు మీరందరూ ఆకర్షణీయమైన ఖరీదైన కప్పులు తీసుకున్నారు. సాధారణ కప్పులు ట్రేలోనే వదిలేశారు. విద్యార్థులు తమతమ కప్పులవైపు చూసుకుని 'అవును' అనుకున్నారు.

ఉపాధ్యాయుడు ఈ విషయంలో ఎలాంటి కంగారులేదు కాని మనం జీవితంలో అన్నింటి కంటే మంచివస్తువుల్నే ఎంచుకుంటాం ఇది ఒకసామాన్యభావన. కాని ఇదేవిషయం అన్ని సమస్యలకు అశాంతికి మూలమని మీకు తెలుసా? మీకు టీతోపాటు దాని రుచి అవసరమే కాని మీరందరు కప్పును సెలెక్ట్ చేసుకోవడంలో ఇతరులతో పోల్చుకోవడంలో బిజీ అయిపోయారు అన్నారు.

విద్యార్థులకు ఉపాధ్యాయుడు చెప్పేపాఠం క్రొత్తగా అనిపించింది. వారు ఆయన మాటల్ని శ్రద్ధగా వినసాగారు ఆయన ఒక్కక్షణం ! 'టీ' మీ జీవితంమ అనుకోండి ఉద్యోగం, డబ్బు, సమాజంలో పేరు ప్రతిష్టలు ఈ కప్పుతో సమానం, వీటితో మన జీవితం విలువ మారదు. టీకప్పు ఏదైనా టీ రుచి మారదు. సంతోషకరమైన జీవితం సాధనాల ప్రాప్తిపైన ఆధారపడిలేదు. వాస్తవంగా చాలా సమయాల్లో మన ధ్యాస కప్పుపైనే వుంటుంది. ఈ చక్రంలో మనం టీని అస్వాదించనట్లే జీవితాన్ని అస్వాదించలేము. స్నేహితులు ఒకరి ముఖం ఒకరు చూసుకుని జీవితపాఠాన్ని నేర్చుకున్నారు.

జీవించాలంటే సంతోషంగా వుండాలనుకోవాలి కాని సాధనాలు జమచేసుకునే చింతలో వుండకూడదు.■

### జోక్ బాక్స్

**భలే ప్రకటన**

**మా క్లినిక్‌లో పళ్ళు ట్రీట్‌మెంట్ చేయించుకున్నవారు 'నీళ్ళను కూడా చక్కగా నమిలి మింగగలరు' అని డెంటిస్ట్ ప్రకటన ఇవ్వడం.**

**చమత్కారి లాయర్**

**మీరెక్కువ విడాకుల కేసులను వాదిస్తుంటారు, ఖాళీ సమయంలో ఏం చేస్తుంటారు అంటే... విడిపోయిన జంటలకు పెళ్ళిళ్ళు చేస్తుంటాను అని అనేవాడు.**



# శివశక్తి స్వరూపిణి దుర్గాదేవి

ప్రపంచమంతా శక్తిని పూజిస్తుంది. మనం కూడా శక్తిసంపన్నమైన ఆత్మలమే కాని సమతుల్యత లేనందున శక్తులు ఎక్కువగా దురుపయోగమవుతాయి. శక్తులు అనేకరకాలు, కొందరు శారీరిక బలంతో సంపన్నంగా ఉంటే మరికొందరు బుద్ధిబలంతో ధన సంపదలతో సంపన్నంగా ఉంటారు.

కొన్నిదేశాలు అణ్వాయుధాలతో సంపన్నంగా వుండి ఇతర దేశాల వారిని భయపెడతూ వుంటాయి. ఈ శక్తులన్నీ భౌతికము క్షణ భంగురమైనవి వీటిని ఉపయోగించే మానవులు కూడా ఈ భౌతికమైన దేహభ్రాంతికి వశమైపోయారు. అందుకే ఈశక్తులను విశ్వకళ్యాణంకోసం ఉపయోగించలేకపోతున్నారు. ఈ భౌతిక శక్తులు మానవుల దుఃఖాన్ని తొలగించడంలో సమర్థవంతంగా లేవు అందుకే అందరూ ఆధ్యాత్మిక శక్తికి కేంద్రమైన పరంపిత పరమాత్మ శివుని, శక్తిస్వరూపమైన దుర్గాదేవిని, శివశక్తులను పూజిస్తుంటారు. భారతీయసంస్కృతిలో వందేమాతరం అని మహిమ చేయబడుతుంది. కాని నేటి సమాజం దీనికి విరుద్ధంగా ప్రవర్తిస్తోంది స్త్రీకి ప్రతీకగా దేవీ మూర్తులను పూజిస్తారే కాని దైవీ విగ్రహాలను కేవలం తొమ్మిది రోజులు పూజిస్తే మన బాధ్యత తీరిపోతుందా?

తొమ్మిది రోజులు భజనలు, కీర్తనలు, జాగరణ చేసినంత మాత్రాన సుషుప్తమైన మానసిక చైతన్యం జాగృతమవుతుందా? జాగరణ ఉపవాసాలతో మనలోని మనోవికారాలు,దుర్వ్యసనాలు, దుర్గుణాలతో విముక్తులమవుతామా? మనల్ని మనమే ఈ విషయాలలో ప్రశ్నించుకొని మననం చేయాలి. మనం భారతీయ సంస్కృతిని ముందుకు నడిపించే దేవతా వంశజులం.

అందుకే మనల్నిమనం ఆత్మదర్శనం చేసుకోవాలి. మన మనసులో వున్న శత్రువులు కామ, క్రోధ, లోభ, మోహ అహంకారాలనే వికారాలను ఎంతవరకు సంహరించాము? వీటి నుండి విముక్తి పొందకపోతే సిద్ధిలభించదు. అందరి మనసుల్లో చైతన్యం కలిగించాలి. కాని కేవలం నవదేవీలను అలంకరించి, పెద్ద విగ్రహాలను పెట్టి భజనలు కీర్తనలు చేసినంతమాత్రాన దుఃఖం అశాంతి అనేది తొలగిపోదు. మనను మనమే గమనించుకొని వికారాలను త్యజించి ఆత్మశుద్ధీకరణ చేసుకోకపోతే ఆత్మశక్తివంతం కాలేదు. శక్తిస్వరూపమైన దుర్గాదేవి వ్యక్తిత్వం, అలంకారాలు, శక్తులకు నిదర్శనం. కొంచెం గమనిస్తే అమ్మవారికి భయంకరమైన సింహాసనం చూపిస్తారు.

అంటేఎలాంటి భయంకరమైన పరిస్థితులనైనా ఎదుర్కొంటూ ఆత్మ శక్తి యుక్తులతో అమ్మవారిలా నిర్భయంగా నిశ్చింతతో స్థిరంగా వుండాలి. నయనాలనుండి వర్షించే ఆత్మికస్నేహం, ముఖంలో మధురమైన చిరునవ్వు, దివ్యత, సంతృప్తి మొ॥దైవీగుణాలు అద్భుతమైన శక్తుల సమతుల్యతకు గుర్తు. చేతుల్లో ధరించిన ఖడ్గం, త్రిశూలం ఆమెశక్తిసామర్థ్యాలు ధైర్యసాహసాలను తెలియజేస్తాయి.

ఆమె దృష్టి కరుణ, దయా భావనలకు నిదర్శనం. అమ్మవారిలోని శక్తి విశ్వకల్యాణానికి, తలపైన కిరీటం దివ్యగుణాల సంపన్నతకు, ఆ తేజస్సు పవిత్రతకు చిహ్నాలు. మనమందరం ఈ నవరాత్రుల్లో స్థూల జాగరణతోపాటు సూక్ష్మంగా నిర్లక్ష్యం అజ్ఞానం నుండి కూడా మేల్కోవాలని సంకల్పం తీసుకోవాలి. దైవీవిగ్రహాలను అలంకరించటంతోపాటు మన జీవితాలను కూడా దైవీగుణాలతో అలంకరించుకోవాలి. అప్పుడు మనలోనిదుర్గుణాలను జయించి దుర్గాదేవిలా మనజీవితంలో సర్వశక్తులు సర్వప్రాప్తులను పొందగలము.■



# యోగానికి ఆధారం సహనశక్తి

ఇప్పుడు మనం వతనానికి వెళ్ళాలని గుర్తుకు రావాలి. ఇందులోనే అన్నీ వచ్చేస్తాయి. వతనానికి అంటే తిరిగి ఇంటికి వెళ్ళాలి ఎందుకంటే మన వతనం పవిత్రమైనది. వికర్మల బరువు ఉన్నవారు, జీవితంలో వికారాలున్న వారు అచటికివెళ్ళలేరు. వతనానికి వెళ్ళాలంటే ముందే ఏర్పాట్లు కూడా చేసుకోవాలి. వతనంలో ఏముంది? ఎందుకు వెళ్ళాలి? ఎందుకంటే అచట ముక్తి ఉంది. అచట శాంతియే శాంతి పవిత్రతయే పవిత్రత ఉంది. అందుకే మనం వతనానికి వెళ్ళాలి.

రావణునితోపాటుకుంభకర్ణుని పైన కూడా విజయం పొందాలి. బాబాచెప్పే ఒకొక్క మాటలో అనేక విషయాలు, అనేక రహస్యాలు ఇమిడి ఉన్నందున బాబాచెప్పే ఒక్కమాట గుర్తున్నా కూడా అందులోనేజ్ఞానమంతాఉంటుంది. గుర్తుచేయడమనేది ఒక పరుగు లాంటిది, ఇదేముఖ్యం. గుర్తు చేయడమేయోగం,ఈ యోగం లోతుగాశక్తివంతంగాఅయ్యేందుకు కొన్ని శక్తులను వృద్ధిచేసుకోవలసి ఉంటుంది. సహనశక్తి లోపిస్తే యోగం కుదరదు. ఇది వేగంగా గాలి తెమ్మెరలా వచ్చి దీపాన్ని ఆర్పేస్తుంది.

సహనశీలత లోపించిన వ్యక్తి 'టచ్‌మీనాట్'లా అవుతాడు. చిన్న విషయానికే వాడిపోయి గాభరా పడతాడు. సహించలేడు సహన శక్తి లేనిచో అతని యోగం చిన్నాభిన్నమవుతుంది, మనసు ఏకాగ్రం కాదు. యోగంలో కూర్చున్నపుడు గతజన్మల రుణాలు,వికర్మలబరువు సుడిగాలి తుఫానులా ఎదుటికి వచ్చినపుడు మనకు సహించుకునే శక్తికావాలి. ప్రపంచంలో శరీరానికి అనారోగ్యం రాని వ్యక్తి ఎవరూ లేరు. ఎందుకంటే అందరూ దేహాభిమానంలో వచ్చి మర్యాదకు విరుద్ధమైన కర్మలు చేశారు.అందువలన ఈ రుణాలు కూడా ఎదుటికివస్తే సహించుకోవాలి.

అలానే మిత్రులు, సంబంధీకులు చుట్టుపక్కలవారు ఎవరితో కలిసి పనిచేస్తామో వారివైపు నుండికూడా పరీక్షలు వస్తాయి. చాలాసార్లు వ్యక్తి వాటినికూడా సహిస్తాడు కాని ఏదైనా అలాంటి పరిస్థితి వచ్చినపుడు అలజడిలోకి వస్తాడు. ఇవికూడా అలాంటివే. ఉదాహరణకు ఇంట్లో తల్లికి మీపై చాలా ప్రేమఉంది. తన ఇంట్లో పూర్తిపరివారంలోనివారినందరినీ అమ్మ ప్రేమిస్తుంది. అందరినీ మధురమైన దృష్టితో చూస్తూ గౌరవిస్తుంది. ఇంట్లో అంతబిజీగా ఉన్నతర్వాత కూడా అందరిపై శ్రద్ధ పెడుతుంది. ఏరోజైనా ఆమె కొంచెం గట్టిగా మాట్లాడితే మా అమ్మ ఇలాఅన్నదని, బాధపడతారు.

ఆమె నీవుపనిచేయటం లేదు, ఏపనికిపనికిరావు, నీవు ముందు ముందు గొప్పవ్యక్తివి అవుతావని నాకు అన్పించడంలేదు, నా సమయాన్ని నీసమయాన్ని కూడా వృదాచేస్తున్నావు, వెళ్ళు నీవు చెయ్యాలనుకున్నది చేసుకోఅంటే అమ్మ ఏమంటున్నదని మీకు షాక్ తగులుతుంది. నిన్నటివరకూ నీవు చాలా మంచివాడివి, బుద్ధిమంతుడివి చాలా విశేషమైన వాడివన్న అమ్మ కేవలం పై పైకే చెప్తూ వచ్చిందా? ఈవేళ ఇక్కడి నుండివెళ్ళు, నీవు ఎందుకూపనికి రావు అంటున్న అమ్మమాటలు మాటి మాటికి గుర్తువస్తాయి కదా.

ఎవరైనా ఈ మాటలు అంటే ఫర్వాలేదు కాని ఇన్ని సంవత్సరాలు పెంచి పెద్దచేసిన అమ్మేనా ఈ మాటలనేది ఎవరైనా విషయమేమిటిసోదరా!అని అడిగినపుడు బయటకు మాత్రం ఏమిలేదని లోలోపల దుఃఖంతో ఉంటాడు.

ఈ విధంగా ఊహించరాని ఎదురుదెబ్బ తగులుతుంది. అయినా మనం సహించుకోవాలి ఎందుకంటే పెద్దలు ఏదో విధంగా నేర్పించేందుకే చెబుతుంటారు.

మనం ఏ పని చేయం ఇంకా ముందుకువెళ్ళం, అభివృద్ధి చేసుకోము, కాని వారు మనమంచి కోరి మనంవృద్ధిలోకి రావాలనుకుంటారు. ప్రేమలో గారాబంతో ఆనందం పొంది పాడైపోతాము. ఎవరిద్వారా మనకు ప్రేమ, పాలన లభిస్తుందో వారి ద్వారానే మనకు శిక్షణకూడాలభిస్తుంది. నేర్పించేది కూడా వారు మనపై ప్రేమతోనే కదా! అందువలన మనం అర్థం చేసుకోలేకపోతే మనసు అలజడి పాలై స్థిరంగాఉండలేము.

యోగంలో స్థిరత్వం లేనపుడు స్థితిలో కూడా స్థిరత్వం వుండదు. మీరు స్వస్థితిలో మీరు ఉన్నపుడే వ్యతిరేకత తొలగిపోతుంది. పరీక్షలు మనను ముందుకు వెళ్ళేందుకు వస్తాయని అర్థం చేసుకుంటే సహించుకోవడం సహజమవుతుంది. పరీక్షలు అందరికీరావలసిందే, పెద్దవాళ్ళకు పరీక్షలు రాలేదని కాదు, అందరికీ వస్తాయి. భగవంతుడు పెద్దవాళ్ళ వైపే ఉంటారనికాదు, భగవంతుని ఇంట్లో ఏ అన్యాయం ఉండదు. అందువలన ప్రతి ఒక్కరి ముందు ఈ పరిస్థితులు సమస్యలు వస్తాయి. కాని అవన్నీ ఉన్నప్పటికి కూడా సహించుకోగలగాలి. కేవలం మీ సమస్యలే సహించుకోవడం కాదు ఇతరులవి కూడా సహించేంత విశాల హృదయం కావాలి.

ఈశ్వరీయమార్గంలోనిందలు, అవమానాలు కూడా వచ్చినా మీరు ఓర్చుకోవాల్సిందే. సహనం ఎలాంటి గుణమంటే దీనిని సహనశక్తి, సహనశీలతయని అంటారు. సహనశక్తికి తప్ప ఏ గుణానికి రెండుపేర్లు లేవు.

కోపం అసహ్యం ద్వేషం ఉత్పన్నమైతే చరిత్రపాడవుతుంది. కోపం వచ్చినపుడు ఇష్టంవచ్చినట్లు మాట్లాడి మర్యాదకు విరుద్ధమైన పనులుచేసి అపరాధులమై చరిత్రకు మచ్చతెచ్చుకుంటాము. ఆత్మ యొక్క పవిత్రతయే భంగమై నష్టపోతే యోగం కూడా భ్రష్టమైపోతుంది. సహనశీలత భ్రష్టమైన వారే యోగంలో భ్రష్టులవుతారు. ఎంత సహించుకుంటామో అంత మనకు లాభం ఉంటుంది. భక్తిలో ఎవరికి గొప్పపేరు ఉందో ఎవరి మాల తయారయిందో వారంతా సహించుకున్నవారే. భక్తమీరా విషంతాగింది, క్రీస్తు శిలువవేయబడ్డాడు.అందుచేత సహనశక్తి, యోగంకోసం చాలా అవసరం.

బాబా చెప్పారు అమృతవేళ లేచియోగంచేయండని ఎవరైనా అంటే, ఇచటఅమృతవేళ వేరేచోట పగలు లేక రాత్రి అనిభావించి నేను ఇపుడులేవకపోతే ఏమవుతుందిలే, ఈ రోజు లేవకపోతే రేపు లేస్తాలే అనుకుంటూ అమృతవేళ మిస్‌చేసుకునే అలవాటవుతుంది. చాలారోజుల తర్వాత లేచినప్పటికీ యోగం కుదరదు. ఎందుకంటే యోగాన్ని అనుభవం చేసుకునేందుకు చాలారోజుల సాధన కావాలి. కేవలం రావణున్నే కాక అతనితో పాటు కుంభకర్ణుని కూడా అంటే నిర్లక్ష్యం, బద్ధకం, నిద్రతో పాటు ఐదువికారాలను చంపినపుడే పూర్తి విజయం అనబడుతుంది.

ఒక సమర్థుడైన యోగిగా అయ్యేందుకు రావణ కుంభకర్ణులను చంపేయడం చాలా అవసరం అందువలన సహనం, వివేచనా శక్తిలేనియోగం స్థిరంగా నిలబడదు.యోగంలో అనుభూతి చేసుకునేందుకు చాలా శక్తులు అవసరం.■



ఇతరులమీద అధికారం, నిజమైనఅధికారం కాదు. స్వీయ ఆలోచనలు, కర్మేంద్రియాలపై *నియంత్రణ* యే అసలైన అధికారం.

- బి.కె. రామ్‌లోచన్ భాయ్‌జీ.

# శ్రద్ధాంజలి



రాజయోగి ఆనంద్‌దాదాజీ

బాప్‌దాదాకు ప్రియమైన ఆనంద్‌దాదాజీ దివంగత సో॥ రమేష్‌షాగారితోపాటు 'సి.ఎ' పూర్తి చేశారు.ఆయన ప్రేరణతోనే ముంబైలోతన ధర్మపత్నితో పాటు 1962లోఈశ్వరీయజ్ఞానం తీసుకున్నారు. వారికి ఈశ్వరీయ సేవ యందు అభిరుచితో విశేషమైన అకౌంట్,ఆడిట్‌సంబంధమైన సేవలన్నీ 59సం॥రాలుగా అంతిమ సమయంవరకు చేశారు.

ఆదిరత్నమై అలసటలేని సేవాధారియైన ఆనందదాదాజీ మాతేశ్వరి జగదంబ సరస్వతి, సాకార బ్రహ్మాబాబా మరియు దాదీలు, దాదాలతోపాటు విశేషమైన సోదరీ సోదరులందరి పాలన తీసుకున్నారు. వారు వినయము, నిరాడంబరత, విశ్వాసపాత్రతగలవ్యక్తిత్వంతో తనువు, మనసు, ధనం మరియు బుద్ధి సహితంగా సంపూర్ణసమర్పితులయ్యారు. జ్ఞానయోగాల దినచర్య యందు క్రమశిక్షణ, సదా ఉత్సాహంతో మహాదానియై సర్వసద్గుణాలతో విశేషాత్మగా వుండేవారు.

వారికి తేలికపాటి గుండెపోటు రావడం వలన అహమ్మదాబాద్‌లో మరియు శాంతివనంలోకూడ చికిత్సజరిగింది. కాని 07-09-2021వతేదీ నాడు సాయంకాలం 6.30గం॥ తీవ్రమైన గుండె నొప్పి రావడంతో సంధ్యా సమయంయోగంలో 7-05ని॥లకు తన90సం॥రాల వయసులో ఆత్మ పురాతన శరీరాన్ని వదలి బాప్‌దాదా ఒడిని చేరింది. వారి పార్థివ దేహాన్ని 08-09-2021వ తేదీనాడు ఉదయమే పాండవ భవన్‌లోని చార్‌ధామ్ యాత్ర చేయించి, శాంతివనంలోని తపస్యాధామం ఎదుట వుంచి బ్రహ్మావత్సలందరూ పుష్పాలతో శ్రద్ధాంజలి అర్పించారు. తర్వాత 11-45 ని॥లకు ముక్తిధామంలో అంత్యక్రియలుచేశారు.బాబాసేవలో అనన్యమైనఆనంద్‌దాదాజీ ఆత్మకు జ్ఞానామృతం దైవీ పరివారంతరఫున ప్రేమతో హృదయపూర్వక శ్రద్ధాంజలిని అర్పిస్తున్నాము.■



## అంతరంగం శీర్షిక

పాఠక మహాశయులకు విజ్ఞప్తి!

ఈ ప్రక్కన ఇవ్వబడిన రెండు విషయాలలో ఏదేని ఒక విషయం గురించి మూడు (3) పేజీలు మించకుండా ఒకవైపు మాత్రమే విషయాన్ని అర్థవంతంగా గ్రహించి, జ్ఞానయుక్తము మరియు స్పష్టమైన అక్షరాలతో మనోరంజకంగా వ్రాసి 'అంతరంగం శీర్షిక' పేరుతో పంపగలరని కోరుతున్నాం. మీరు పంపిన వాటిలో ఆమోదయోగ్యమైన వ్యాసము ప్రచురింపబడుతుంది. కావున అందులో మీ పేరు, చిరునామా, సేవాకేంద్రం, పూర్తి వివరాలు, ఫోన్ నెంబర్‌తో సహా పంపగలరు. మీ వ్యాసాలు తిరిగి పంపబడవు.

వీటిపై తుది నిర్ణయం ప్రధాన సంపాదకులదేనని గమనించగలరు.

**విషయములు**

1. ప్రభోదాత్మకం.
2. ప్రయోగాత్మకం.

సూచన: తేదీ 01-12-2021 లోపల చేరుకొన్న వ్యాసాలు మాత్రమే స్వీకరించి, ప్రచురింపబడునని పాఠకులు గమనించగలరు.

## జగతికి సౌభాగ్యం

జ్ఞాన సాగర మథన విజయోత్సవ ప్రజాపిత బ్రహ్మా
మీ అంతర్మథన ఆత్మచైతన్యం జగతికి సౌభాగ్యం
నాటకరంగ బంధన మా ఆత్మలకు స్వాతంత్ర్యం
పునరాగమన త్రికాలదర్శి భాగ్యశాలి ప్రజాపిత బ్రహ్మా
ఎంతటివిశుద్ధం మీసంకల్పం ఎంతటివిలక్షణం మీసంస్కారం
ఎంతటి పరమార్థం ఎంతటి పరమోన్నతం మీ త్యాగఫలం
స్వ పరివర్తనయే విశ్వపరివర్తన అను నినాదంతో
ప్రతి హృదయంలో జ్ఞాన తరంగాలను అలలెత్తించినారే
పరమార్థ భాగ్యపథమున జయప్రదం గావించే
స్వరాజ్యధికారి సిద్ధి స్ఫూర్తిని రవళించినారే
జన్మ జన్మాంతరాల మా పాప ఖాతాను పరిష్కరించే
దివ్య పురుషార్థ కిరటాలను మోచే పరిగెత్తించినారే
సౌభాగ్య సంస్కార మార్గాన నడిపించి
అసంభవ సద్గతిని సంభవమే అనిపించినారే
అందీ అందని ముక్తి జీవన్ముక్తి ఫలాన్ని తినిపించినారే
మేరా బాబా భాగ్యవిధాత తలంపులలో నను నింపినారే
సద్ధర్మ సంస్థాపన సంకల్ప సమ్మిళిత కల్ప కల్ప బాప్‌దాదా
నాటికల్పందిద్దిన మీఆశీర్వాదాల అవినాశితిలకం నాభాగ్యం
పునః భ్రమణమైనా సుమధుర స్వప్న సౌభాగ్యం

- బి.కె. సుబ్బారావు, మోక్షగుండంవీధి, ప్రొద్దుటూరు.

## దసరా పండుగ

వచ్చింది వచ్చింది దసరా పండుగ
తెచ్చింది సరదాలెన్నో
కామ క్రోధలోభ మోహ అహంకారాలు
స్త్రీ పురుషులలో కలబోసి వికారాలు పది
కంబైండ్ రావణాసురుడు దశకంఠుడు
జరిగింది రావణ వధ ఈ దసరానాడే
సంహరించెను రావణుని నిరాకార ఆత్మారాముడు
విజయదుంధుభులు మ్రోగినవి విజయదమినాడు
చేసిరి ఆయుధపూజలు దసరానాడే
సాధించిరి విజయం పంచపాండవులు కౌరవులపైన
మే మే కాదు నేను నేను అనే మేకను
బలిచేయాలి అవినాశిరుద్ర జ్ఞానయజ్ఞంలో
జమ్మి వృక్షానికి చేస్తారు పూజలు దసరానాడు
కల్పవృక్షంలో సృష్టిరహస్యం తెలుసుకోవాలి
బీజరూపి శివుడని తెలుసుకో
తెలుసుకొని మసలుకో జ్ఞానివై
యోగివై రాజయోగివై జీవించు ఈ సంగమయుగంలో
పరమాత్మ శివుడు బ్రహ్మాతనువులో వచ్చెనని తెలుసుకో

- బి.కె. భాగ్యలక్ష్మి, పరకాల, వరంగల్.

## చా ణ క్య నీ తి

**జలే తైలం ఖలే గుహ్యం పాత్రే దానం మనాగపి**
**ప్రాజ్ఞే శాస్త్రం స్వయం యాతి విస్తారం వస్తు శక్తితః**

**నీటిలో పడిన నూనె, దుష్టునకు చెప్పిన రహస్యం, యోగ్యునికి ఇచ్చిన దానం, బుద్ధిమంతునికి చెప్పిన శాస్త్రం ఇవి కొంచెమే అయినను వానిలో గల సహజశక్తిచే అధికముగా విస్తరించును.**



చెప్పకోండి చూద్దాం! సమాధానం: **నాలుక.**

Owner **Sist. B.K. Saroja** on behalf of Prajapita Brahma Kumaris Ishwariya Vishwa Vidyalaya, Mount Abu, Rajasthan (India)
Printed, Published and Edited by **B.K. Saroja** published from H.No.7-1-406, Opp. Monda Market, Above Central Bank, Secunderabad - 500003. Telangana (India). Phones: 040-27712444, E-mail: mondabk@gmail.com and printed from Premier Press, 37, Reddy Shopping Complex, Tilak Road, Abids, Hyderabad - 500 001.


















**1.సంగారెడ్డి:** సూపరింటెండెంట్‌ఆఫ్‌పోలీస్ ఎం.రమణకుమార్‌గారికి రాఖీకడుతూ బి.కె.ఉషగారు, బి.కె.గంగగారు. **2.వై.ఎమ్.ఆర్ కాలని(ప్రొద్దుటూర్):** రాఖీ మరియు శ్రీకృష్ణజన్మాష్టమిసందర్భంగాఎమ్మెల్యేశివప్రసాద్‌గారికి రాఖీకట్టి ఈశ్వరీయకానుకనిస్తూబి.కె.గీతాబెహన్‌జీ,బి.కె.హేమగారు. **3.జడ్చర్ల (మహబూబ్ నగర్):** నగరపాలిక చైర్మన్ దొరపల్లిలక్ష్మి గారికి మరియు వైస్‌చైర్మన్ పాలది సారిక గార్లకు రాఖీకడుతూ బి.కె.ప్రభగారు. **4.నాగర్‌కర్నూల్:**శాసన సభ్యులు మర్రిజనార్ధన్‌రెడ్డిగారికి రాఖీకడుతూ బి.కె.ప్రభగారు,బి.కె.సుజ్ఞానిగారు. **5.నల్గొండ:** జిల్లాకలెక్టర్ ప్రశాంత్‌జీవిన్‌పాటిల్‌గారికి రాఖీకడుతూ బి.కె.ధనలక్ష్మి గారు, బి.కె.భవానిగారు. **6.ఓల్డ్‌గాజువాక(విశాఖ):**ఎమ్మెల్యే టి.నాగిరెడ్డిగారికి తదితరులకు రాఖీకడుతూ బి.కె.సోమేశ్వరిగారు,బి.కె.అరుంధతిగారు. **7.వనపర్తి:**జిల్లాకలెక్టర్ యాస్మిన్‌బాషా గారికి రాఖీకడుతూ బి.కె.శోభగారు,బి.కె.నాగమణిగారు. **8.బనగానపల్లె(కర్నూల్):** గ్రంథాలయఅధికారి పి.రాఘవ రెడ్డిగారికి రాఖీకట్టి ఈశ్వరీయ కానుకనిస్తూ బి.కె.విజయగారు.

POSTAL REGD. NO. H/SD/511/2018-20 RNI REGD. NO. APTEL08927/01/1/2005-TC
Date of Posting : 17th of every month
Date of Publication : 5-10-2021

1


2


3


4


5


6


7




1.శాంతివనం(మౌంట్‌ఆబూ):బ్రహ్మకుమారీస్‌సంస్థఅడిషనల్ చీఫ్ రాజయోగినిబ్రహ్మకుమారి మున్నిబెహన్‌జీగారికి గౌరవడాక్టరేట్‌నుప్రధానంచేస్తూ కింగ్‌డమ్ ఆఫ్‌టోంగా కామన్‌వెల్త్ ఒకేషన్ యూనివర్సిటీ కులపతి డా।।రిపురంజనగారు, చిత్రంలో బ్రహ్మకుమారీస్ ముఖ్యప్రశాసిక రాజయోగిని రతనమోహినిదాదీజీ, రాజయోగిని బి.కె.సంతోష్ బెహన్‌జీ, రాజయోగి బి.కె.బ్రిజ్‌మోహన్‌భాయ్‌జీ, రాజయోగి బి.కె.మృత్యుంజయ్‌భాయ్‌జీ తదితరులు. 2.ఖమ్మం: సేవాకేంద్రం రెండవఅంతస్థును ప్రారంభించడానికి విచ్చేసిన తెలంగాణ రవాణాశాఖామంత్రి పువ్వాడఅజయ్‌కుమార్‌గారికి, వారి సతీమణి బి.కె.వసంతలక్ష్మిగారికి ఈశ్వరీయకానుకనిస్తూ బి.కె.సవితబెహన్‌జీ, బి.కె.శాంతబెహన్‌జీ,బి.కె.అరుణగారు,బి.కె.విమలగారు, బి.కె. మూర్తిగారు,బి.కె.సుధాకర్‌గారు. 3.షాపూర్‌నగర్(సికింద్రాబాద్):సేవాకేంద్రంలో'యోగభట్టీ'కార్యక్రమానికి మౌంట్‌ఆబూనుండివిచ్చేసిన రాజయోగిరాజాభాయ్‌గారు. 4.మోండా మార్కెట్(సికింద్రాబాద్):'టీచర్స్‌డే' సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించిన అనంతరం బి.కె.సరోజ బెహన్‌జీ. బి.కె.సుజాతగారు. 5.మహబూబ్‌నగర్: శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో బి.కె.మహాదేవిబెహన్‌జీ,బి.కె.సమతగారు. 6.రాయచోటి(కడప):ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిగారికి రాఖీకడుతూబి.కె.అరుణగారు. 7.ఎం.వి.పి కాలని(విశాఖ):సేవాకేంద్రం '25వసంతాల సిల్వర్‌జూబ్లి సెలబ్రేషన్స్'లో ఆంధ్రప్రదేశ్ టూరిజం మినిస్టర్ అవంతి శ్రీనివాస్‌గారికి ఈశ్వరీయ కానుకనిస్తూ బి.కె.సత్యవతిగారు, చిత్రంలో బి.కె.రజనిబెహన్‌జీ, బి.కె.అన్నపూర్ణబెహన్‌జీ.